## జిల్లా ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



16లో..

వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

శనివారం 26, ఆగష్టు , 2023 16 పేజీలు

## ఈఆర్ఓ కార్యాలయ ఏర్పాటుకు

# అధికారులే అడ్డు



ఈఆర్ఓ కార్యాలయ ప్రారంభం కాకుండా అడ్డుకునేది ఎవరూ..?

ప్రజల విద్యుత్ సమస్యలపై కొంతమంది విద్యుత్ అధికారులే మోకాలడ్డు...

సమస్యలపై జిల్లా కేంద్రానికి రావాలంటే 100మైళ్లు దాటాల్సిందే..

జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని వినియోగదారుల వేడుకోలు..

కాటారం, ఆగష్టు 25, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలో ప్రజలకు సుపరిపాలన అందించాలనే లక్ష్యంతో అనేక శాఖలకు ప్రజలకు అనుసంధానంగా ఏర్పాటు చేస్తే కొంతమందికి మాత్రం జీర్ణించుకోలేక పోతున్నారనే దానికి నిదర్శనం కాటారం సబ్ డివిజన్ పరిధిలో గత విద్యుత్ శాఖ ఈఆర్ఓ కార్యాలయ ఏర్పాటు. ఓవైపున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా కాటారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కసరత్తు చేస్తుంటే, విద్యుత్ శాఖకు చెందిన ఈఆర్ఓ కార్యాలయం మంజూరైన దానికి సొంత శాఖ అధికారులే అడ్డుకుంటు అభివృద్ధికి కాటారం సబ్ డివిజన్ ప్రజలకు ఆమడ దూరంలో

2 లో..



16లో..



16లో..

## నర్సంపేటలో వ్యవసాయ యంత్రీకరణ పరికరాల

# పండుగ

నర్సంపేట, ప్రభాతవార్త : నర్సంపేట నియోజకవర్గ రైతుల కోసం రూపాయలు 75 కోట్లతో వ్యవసాయ యాంత్రీకరణ పైలెట్ ప్రాజెక్టు పండుగ శుక్రవారం ఎంతో సంబరంగా జరిగింది. యాబై శాతం సబ్సిడీతో రూ.37కోట్ల 50లక్షల నిధులు విడుదల కావడంతో ఈ ప్రదర్శన నిర్వహించారు.

అభివృద్ధి ప్రధాత పెద్ది, ఎంపి కవిత

నాటి కళ నేడు నెరవేరింది: ఎమ్మెల్యే పెద్ది

## పారదర్శకంగా గృహలక్ష్మీ

# లబ్ధిదారుల ఎంపిక

అర్హులైన ప్రతి నిరుపేదలకు పథకం వర్తింపు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



16లో..

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

జిల్లాలోని గృహలక్ష్మీ లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని,అ ర్హులైన ప్రతి నిరుపేదలకు ఈపథకం వర్తింపజేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. రేగొండ తహశీల్దార్ కార్యాలయం, గణపురం తాసీల్దార్ కార్యాలయంలో సంబంధిత తాసీల్దార్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు.



## మొబైల్స్ నుంచి పిల్లల్ని రక్షించండి

తల్లిదండ్రులకు విద్యాసంస్థల హెచ్చరిక

పెద్దలు కూడా అలవాట్లు మానాలంటున్న నిపుణులు

స్వీయ నియంత్రణ లేకుంటే ముప్పుతప్పదట

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ : కుటుంబాల్లోని సభ్యులందరూ, హోటళ్ళు రెస్టారెంట్లలో మనకు కనిపించేవారూ, రోడ్డుమీది పాదాచారులూ, చివరికి ఆటోల్లో ప్రయాణించే దినసరి కూలీలూ, ఇలా ప్రతీ ఒక్కరూ ఒంటరిగా ఉన్నా లేదా సమూహంలోనైనా, మొబైల్ ఫోన్‌కి అంకితమైపోవడం నిత్యకృత్యం. అవసరార్థమో.,అనవసర కార్యమో, ఏదైనాగానీ సమాజాన్ని ఈ జాడ్యం పీడిస్తున్నది. ఇది సరికాదని తెలిసినా, పద్ధతి మార్చుకుని ఈరోజునుంచీ దీన్ని వదిలేద్దామని

# మొబైల్స్ నుంచి పిల్లల్ని రక్షించండి

(మొదటి పేజీ తరువాయి..)

మనసులోనే ప్రతిజ్ఞలు చేసుకున్నా, ఎవరివల్లా కావడంలేదనేది కూడా అందరిదీ సీ వ్యయానుభవమే. ఇంక ఈ భూతాన్నుంచి బయటపడలేమనే ఆందోళన కూడా కలుగుతున్నది. ఎవరో కొందరు మాత్రం సెల్‌ఫోన్‌లకు బానిసలు కాకుండా హాయిగా జీవిస్తున్నవారూ లేకపోలేదు.,కాకపోతే చాలా తక్కువమంది ఉంటారు. నానాటికీ ఈ సమస్య తీవ్రతరమవుతున్నది. భారత దేశ జనాభాలో 1.10 బిలియన్ మొబైల్ వినియోగదారులున్నారని, ఇది 77శాతానికి పైగా నమోదయిందంటూ, ప్రభుత్వం చెబుతున్న గణాంకాలను చూస్తే, ఇది సాంకేతిక విప్లవమా లేక సమస్యల వలయమా అనే ఆందోళన కలుగుతున్నది. వృద్ధులు మొదలుకుని పసి పిల్లల దాకా ఈ విషవలయంలో కూరుకుని అల్లాడుతున్నారు. మానసిక–శారీరక రుగ్మతలకు బలైపోతున్నారు. ఇదంతా మనందరికీ తెలిసిన విషయమే. ఈ నేపథ్యంలో అనేక విద్యాసంస్థలు తలితండ్రులను హెచ్చరిస్తూ సూచనలు ఇస్తున్నారు. ప్రభుత్వ ప్రైవేటు రంగాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు మొబైల్స్ వాడకానికి సంబంధించి, పిల్లలను దూరంగా ఉంచాలని కోరుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వారి చేతికి ఫోన్‌లు ఇవ్వకూడదని, అసలు అందుబాటులో ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని యాజమాన్యాలు పెద్దఎత్తున తలితండ్రులను అప్రమత్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో ప్రభాతవార్త ఇదే అంశానికి సంబంధించిన వ్యాసాన్ని అందిస్తూ తద్వారా ఎంతోకొంత మార్పు వస్తుందనే ఆశతో ఈరంగంలోని నిపుణుల పరిశోధనాంశాలను పొందుపరచడం జరుగుతున్నది.

**మొబైల్ ఫోన్‌లతో ఐదు ప్రధాన నష్టాలు :**

ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన అనేకమంది నిపుణులు సెల్‌ఫోన్ వాడకం ద్వారా ఎదురయ్యే ఐదు రకాల ప్రధాన సమస్యలను అధికారికంగా ప్రకటించారు. ముఖ్యంగా చిన్నారులకు అరిష్టాన్ని తెచ్చిపెడుతున్నదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇందులో మొదటిది మెదడు సంబంధిత వ్యాధులు సంక్రమిస్తున్నాయట. వీడియోగేమ్స్, ఫోన్‌కాల్స్, మెసేజెస్ కి పిల్లలు కూడా అలవాటు పడిపోయినట్లు వారు తమ పరిశోధనలో వెల్లడించారు. దీనివల్ల ఎలక్ట్రోమాగ్నటిక్ రేడియేషన్ ప్రభావం పిల్లల సున్నితమైన మెదడుమీద పెనుప్రభావం చూపించి, నరాల వ్యవస్థను దెబ్బతీస్తుందని చెప్పారు. మొబైల్‌ని ఇలా ఒక్క నిముష ం పాటు వాడితే, అది గంటకు పైగా చిన్నారుల నాడీవ్యవస్థకు చేటు తెస్తుందని అంటున్నారు. తద్వారా వారి విద్యాసంబంధ అంశాలన్నీ దారి తప్పుతాయని వివరించారు. ప్రతీదానికీ నెట్ మీద ఆధారపడి ఆ సమాచారాన్ని తమ నిత్యవిద్యావిధానానికి జోడించుకుంటూ మనుగడ సాగే అలవాటు మితిమీరి.,విద్యార్థుల విద్యా ప్రమాణాలు కూడా దిగజారిపోతాయని తమ అధ్యయనంలో తెలిసిందంటూ ఆ నిపుణులు పేర్కొనడం నిజంగా ఆందోళనకరమే. ప్రధానంగా ఏకాగ్రత పోతున్నదట. దీంతో చదువులపట్ల ఆసక్తిని కోల్పోవడాన్ని ఆ స్టడీలో గ్రహించారట. తీవ్రమైన నీరసం, కళ్ళు అలసిపోయి షార్ట్‌సైట్(చత్వారం) రావడం, అంతే కాకుండా సంతోష లేదా దు:ఖ సమయాల్లో రిలీక్స్‌కోసం మొబైల్‌ఫోన్‌ని ఆశ్రయించే దురలవాటుకి బానిసైపోతున్నారని వారు మరో ఆసక్తికర అంశాన్ని వెల్లడించారు. ప్రతీ చిన్న విషయానికీ చిరాకుపడిపోవడం, మానసిక ప్రశాంతతను కోల్పోతూ, ఎక్కువ సమయం ఒంటరిగా గడపడానికే ఇష్టపడటం వంటి విపరీత ప్రవర్తనలు పెరిగిపోవడం దీన్ని"నోమోఫోబియా" రుగ్మతగా వైద్యులు వర్గీకరించారు.

**నిద్రలేమితో అవస్థలు :**

ఇలా గంటలతరబడి ఫోన్‌ని వాడటమే కాకుండా, ఉదయం నిద్ర లేవడానికి కూడా ఇదే మొబైల్‌లో "అలారం" పెట్టుకుని పడుకోవడం, అదికూడా దిండుకింద తలకి దగ్గరగా ఉంచుకోవడంతో మైక్రోవేవ్ రేడియేషన్ మూలంగా చిన్నారుల సుఖనిద్రకూడా కరవైపోతుందని చెప్పారు. క్రమేపీ ఇది వారి మానసిక స్థితిని బలహీనపరచచడమే కాకుండా, శారీరక రుగ్మతలను కూడా తెచ్చిపెడుతుందని, స్థూలకాయం వస్తుందని భయందోళనలు వ్యక్త పరిచారు.

మరి దీనికి పరిష్కారమేమి ? అదే అధ్యయనకారులు ఈ సమస్యకు కొన్ని పరిష్కారమార్గాలను కూడా సూచించారు. ఇందులో మొదటిదేమంటే.,అసలు పెద్దలే ముందుగా మితిమీరిన మొబైల్‌ఫోన్ వాడకాన్ని స్వీయనియంత్రణలోకి తెచ్చుకోవాలి. ఏదో ముఖ్యమైన అంశంకోసం మాత్రమే ఈ సాధనాన్ని వినియోగించుకుని, అనవసరంగా ప్రతీ దానికీ దానిమీద ఆధారపడి, దానికి బానిసైపోయే స్థితినుంచి బయటపడటానికి ప్రయత్నించాలి. ఇలా చేయడం వల్ల చిన్నపిల్లలకు కూడా ఫోన్ అందుబాటులో లేకుండా పోతుంది. పెద్దవాళ్ళే ముఖాల్లో ఫోన్‌లు పెట్టుకుని కూర్చుంటే పిల్లలు కూడా అదే ఆదర్శంగా తీసుకుంటారనే విషయాన్ని విస్మరించరాదని చెప్పారు. ఏదేని విజ్ఞాన సంబంధ విషయాలను పిల్లలకు మొబైల్‌ద్వారా బోధించాల్సి వస్తే, పెద్దలే దగ్గరుండి హెడ్‌ఫోన్‌లను వినియోగించాలని, సాధ్యమైనంత తక్కువ ధ్వని (లోవాల్యూమ్)ఉండేలా చూసుకోవాలన్నారు. పిల్లలు నిద్రకి ఉపక్రమించడానికి కనీసం రెండు గంటలముందుగా సెల్ వినియోగాన్ని ఆపేస్తే, పిల్లలతో పాటుగా, పెద్దలకు కూడా హాయిగా నిద్రపడుతుందన్నారు. ఈ ప్రమాదంనుంచి మన చిన్నారులను కాపాడుకుందామా ? లేక పెద్దలుకూడా వాళ్ళ అలవాట్లను ఏమాత్రం మార్చుకోకుండా, వీరిదారిలోనే భావితరాలను నడిపిస్తూ వారి గొంతులు కోద్దామా ? సమాజమే తేల్చుకోవాలి. ఇందులో వాళ్ళువీళ్ళు అని లేదు.,ప్రతీ పౌరుడి బాధ్యత ఉన్నది. ఎవరికి వారే ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఈక్షణమే ఈ మితిమీరిన మొబైల్ వినియోగపు దురలవాట్లనుంచి బయటపడటానికి మనసుల్లోనే భీష్మప్రతిజ్ఞలు చేసుకుందాం.

## బిజెపోళ్లను ఉరికించి కొట్టిండ్రు

**క్యాంపు ఆఫీస్ ముట్టడి విఫలం**

**పోలీసుల పని బిఆర్ఎస్ చేసింది**



**పరకాల– ప్రభాతవార్త:**

పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం బుధవారం ముట్టడికి బిజెపి పార్టీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పరకాల పోలీసులు కొందరు బిజెపి నాయకులను ముందస్తుగానే అరెస్టు చేశారు. ఆయన అరెస్టుకు గురి కానీ వారు నాయకులు క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. అప్పటికే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు సమావేశం నిర్వహించుకుంటున్నారు. బిజెపి నాయకుల రాకను గమనించిన బిఆర్ఎస్ వర్గీయులు వారిపై తిరగబడ్డారు. ఉడికించి, ఉడికించి కొట్టారు. బూతులు తిడుతూ తరమివేశారు. ముట్టడికి పోతే చిత్తడి చేశారు. ఇంత తతంగం జరుగుతున్నా పోలీసులు ఒక సినిమా షూటింగ్ చూస్తున్నట్లుగా వ్యవమరించడం విమర్శలకు తావిస్తోంది. ఇక్కడ ముట్టడికి పాల్పడిన వారిని అడ్డుకోవాల్సిన పని పోలీసులది అయినా పోలీసుల కంటే ముందుగా స్పందించిన బిఆర్ఎస్ వర్గీయులు దాడి చేయగా తీవ్ర గాయాల పాలయ్యాడు. ఆ సమయంలో అతని చికిత్స నిమిత్తం వరంగల్‌కు తరళించడం గమనార్హం. తిరిగి బిజెపి వర్గాలపై టిఆర్ఎస్ దాడి చేయడం రెండవ సంఘటనగా జనం చర్చించుకుంటున్నారు.

## నాలుగు రోజులు జాగ్రత్తలు తీసుకుంటే కండ్లకలకను నివారించవచ్చు

**-ఏపీవో డేవిడ్‌రాజ్**

**భద్రాచలం ప్రభాతవార్త:**

వాతావరణం మార్పు వలన సీజనల్ వ్యాధులతో పాటు కండ్ల కలక అనేది వైరస్ ప్రభావం వలన వస్తుందని నాలుగు రోజుల పాటు తగిన జాగ్రత్తలు తీసుకుంటే దానంతట అదే తగ్గిపోతుందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ ఇన్చార్జి ఆర్‌సిఓ గురుకులుం డేవిడ్‌రాజ్ అన్నారు. శుక్రవారం తన ఛాంబర్‌లో కండ్ల కలక సంబంధించిన భద్రాచలం హోమియోపతి డాక్టర్ వెంకటేశ్వర్లు ఏపీఓ జనరల్, యూనిట్ అధికారులకు మాత్రలు అందించారు. అనంతరం ఏపీఓ జనరల్ మాట్లాడుతూ.. వాతావరణం, దుమ్ము ధూళి ప్రభావం వలన కండ్ల కలక అనే వ్యాధి వ్యాపిస్తుందని తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఎటువంటి హానికరం ఉండదని కంట్లో ఉన్న నలుసు పూసుల రూపంలో బయటకు వస్తుందని అంతేగాని భయపడవలసిన పని ఏం లేదని ఆయన అన్నారు. తప్పనిసరిగా వైద్యులు సూచించిన ప్రకారము కండ్ల కలక వ్యాధి వచ్చినవారు ఐదు రోజులు ఈ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని, రానివారు ముందు జాగ్రత్తగా భోజనం చేసిన తర్వాత నాలుగు రోజులు తీసుకుంటే సరిపోతుందని అన్నారు. అనంతరం ఐటీడీఏ కార్యాలయంలోని వివిధ విభాగాలకు సంబంధించిన సిబ్బంది అందరికి మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధి.కారి భీమ్, ఏపీఓ పవర్ మునీర్ పాషా, డిఎస్ఓ ప్ర భాకర్‌రావు, హోమియోపతి సిబ్బంది పాల్గొన్నారు.

## దళితబంధు పథకం దరఖాస్తులపై విచారణ ప్రక్రియ చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**



**కొత్తగూడెం, ఆగస్టు 25 – ప్రభాతవార్త:**

దళితబంధు పథకానికి వచ్చిన దరఖాస్తులు విచారణ ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల దళితబంధు నియోజకవర్గ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీవోసీ మినీ సమావేశ మందిరంలో దళితబందు రెండవ విడత ధరఖాస్తులు పరిశీలన, మొదటి విడత ఏర్పాటు చేసిన యూనిట్లు నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. దళితబందు రెండవ విడతలో నియోజకవర్గానికి 1100 మంజూరు చేసినట్లు చెప్పారు. ఇపనపటి వరకు 3310 ధరఖాస్తులు వచ్చాయని, వచ్చిన ధరఖాస్తులు ఆధారంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి లబ్దిదారుల జాబితా తయారు చేయాలని అన్నారు. విచారణ ప్రక్రియ నిష్పక్షపాతంగా జరగాలని, దళితుల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా దళితబందు పథకాన్ని చేపట్టినట్లు చెప్పారు. యూనిట్ల ఎంపికలో సెక్టార్ అధికారులు లబ్దిదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని చెప్పారు. మొదటి విడతలో జిల్లాలో 421 యూనిట్లు ఏరాప్రటు చేసినట్లు అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ సంజీవరావు, దళితబందు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు



అర్జున్, జినుగు మరియన్న, వెంకటేశ్వర్లు, రాంప్రసాద్, సీతారాం, పశుసంవర్ధకశాఖ డీడీ పురంధర్, కమీషనర్లు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ ఓటును పరిశీలన చేసుకోవాలి

**కొత్తగూడెం, ఆగస్టు 25 – ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ ఓటును పరిశీలన చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. ఈ నెల 26వ తేదీ శనివారం నాడు, 27వ తేదీన ఆదివారం నాడు జిల్లాలోని 1095 పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితా పరిశీలనకు ప్రత్యేక కానయంపుఉల నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. అన్ని పోలిగ్ కేంద్రాల బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని, ప్రతీ ఓటరు తప్పనిసరిగా తన పేరును పరిశీలన చేసుకోవాలని అన్నారు. ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు కానీ మార్పులు చేర్పులు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించి నిర్దేశిత ఫారాలలో ధరఖాస్తు చేయాలని చెప్పారు. సలహాలు, సూచనలు కోసం బూత్‌స్థాయి అధికారులను అడిగి తెలుసుకోవాలని అన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఈ పరిశీలన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 25 :**

అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, దేశంలో ఎక్కడాలేని విధంగా దివ్యాంగులకు రూ.4016లు అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అనిప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండల కేంద్రంలోని కిన్నెర కళ్యాణమండపంలో పినపాక నియోజకవర్గంలోని దివ్యాంగులకు మంజూరైన పెన్షన్ రూ.4016 పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గంలో 3287మంది దివ్యాంగులు ఉన్నట్లు, ప్రతిఒక్కరికి రూ.4016లు రాష్ట్రప్రభుత్వం అందజేస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ఎవరూ ఊహించని రీతిలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుకు సీఎం కేసీఆర్ చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అభివృద్ధిలో రాష్ట్ర రూపురేఖలే మారిపోయాయన్నారు. అన్నివర్గాలను ఆర్థికంగా ప్రోత్సహిస్తూ రాష్ట్రప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. పినపాక నియోజకవర్గంలో 1100మందికి దళితబందు ఇచ్చేందుకు అన్నిఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ రేగా దివ్యాంగులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నిమండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి స్మగ్లర్ పై పీడీ యాక్ట్

**చర్లపల్లి కారాగారంలో అప్పజెప్పిన ఆత్మకూర్ సిఐ రవిదాజ్**

**వరంగల్ క్రైం ఆగష్టు 25 ప్రభాతవార్త:**
గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న ములుగు జిల్లా పందికుంట గ్రామానికి చెందిన చెక్క కుమార స్వామిపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం ఆత్మకూరు ఇన్స్ స్పెక్టర్ రవిరాజ్ హైదరాబాద్ లోని చర్లపల్లి కారాగారంలో జైలర్ సమక్షంలో పీడీ యాక్ట్ ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ వివరాలు వెల్లడిస్తూ నిందితుడు తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి ఎక్కువ ధరకు మహారాష్ట్ర, హైదరాబాద్ ప్రాంతాల్లో విక్రయించే వాడు. ఈ ఏడాది మే 29న నిందుతుడు కారులో 24లక్షల రూపాయల విలువ చేసే 120కిజిల గంజాయిని మహారాష్ట్రకు హేద్రాబాద్ తరలిస్తుండగా ఆత్మకూర్ పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు, నిందుతుడిపై మహా రాష్ట్రలో రెండు, ములుగు మహబూబాద్ జిల్లా




గూడూరులో కేసులు నమోదు అయ్యాయి. దేశ భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న గంజాయి విక్రయదారులపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని అలాంటి వారిపై పిడి యాక్ట్ చేయబడుతుందని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన తెలంగాణా ఉద్యమ నాయకురాలు రహీమున్నిసా

**ప్రభాతవార్త-హన్మకొండ:**
తెలంగాణా ఉద్యమ నాయకురాలు రహీమున్నిసా బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తన ముఖ్య అనుచరులతో శుక్రవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్,జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ బిర్జా అజీజుల్లా బేగ్ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి,వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తంరావు దళ్వీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి రహీమున్నిసా తన ముఖ్య అనుచరులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.తెలంగాణ కోసం అహర్నిశలు



కొట్లాడిన తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన రహీమున్నిసాపై 153 కేసులు ఉన్నాయి.తెలంగాణ రాష్ట్రము ఏర్పాడిన తర్వాత అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ కోసం కొట్లాడిని రహీమున్నిసా పై ఉన్న కేసుల్లో ఇప్పటి వరకు ఏ ఒక్క కేసు ఎత్తేయలేదని,మైనారిటీలను మరియు తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమకారులను విస్మరించిందని వారికి ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు.రహీమున్నిస్సాతో పాటు ముఖ్య అనుచరులైన మహమ్మద్ నజీమా బేగం, మహమ్మద్ నిజాముద్దీన్, మహమ్మద్ సాబీర్, మహమ్మద్ సమీర్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ ఆయుబ్, జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ అబ్దుల్ బాఖి, మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీం, మైనారిటీ సెల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ అజహర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా తీజ్ పండుగ ఉత్సవాలు

**ప్రభాతవార్త-హన్మకొండ:**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో లోటస్ కాలనీ మరియు దీన్ దయాళ్ నగర్లో గిరిజనులతో కలిసి తీజ్ పండుగ ఉత్సవాల్లో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ గిరిజనులందరికీ చీఫ్ విప్ తీజ్



పండుగ శుభాకాంక్షలు తెలిపారు.గిరిజన సాంస్కృతిక వైభవానికి తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు.గిరిజన మహిళలు ఆనందంగా జరుపుకునే ప్రకృతి పండగ తీజ్,అని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు.తీజ్ పండగ సందర్భంగా గోధుమ బుట్టలు నెత్తిన పెట్టుకొని పాటలు పాడుతూ,గిరిజన నృత్యం చేసిన గిరిజన మహిళలు.ప్రకృతిని ఆరాధిస్తూ గొప్పగా పూజించే గిరిజన సాంస్కృతిక పండగ తీజ్ ఉత్సవాల్లో పాల్గోనడం సంతోషంగా ఉంది.కార్పొరేటర్లు, దాస్యం అభినవ్ భాస్కర్, ఏనుగుల మానస రాంప్రసాద్, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయ కృషీవలుడు మండల్

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 25 ప్రభాతవార్త :**
మండల్ కమిషన్ రిపోర్ట్ ద్వారా భారత దేశంలో సామాజిక న్యాయానికి పునాదులు వేసిన మహానేత బిందేశ్వర ప్రసాద్ మండల్ అని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేష కొనియాడారు. బీసీ విద్యార్థుల ఆధ్వర్యంలో యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన 105వ మండల్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శేష మాట్లాడుతూ మండల్ కమిషన్ సీఫారసుల మేరకే భారతదేశంలో 52శాతం ఉన్న ఇతర వెనుకబడిన తరగతులకు కేంద్ర ప్రభుత్వ విద్యా ఉద్యోగాలలో 27శాతం రిజర్వేషన్లు అమల్లోకి వచ్చాయని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఓబీసీల అభివృద్ధికి సంక్షేమానికి తన మండల కమిషన్ రిపోర్టులు 40సిఫారసులు చేస్తే ఒక్క రిజర్వేషన్లు తప్ప ఏ ఒక్క సిఫారసును ఏ ప్రభుత్వం కూడా అమలు చేయడానికి ముందుకు రాకపోవడం వలన దేశంలో ఓబీసీల పరిస్థితులలో ఏమాత్రం మార్పు లేదని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఓబీసీల కులగణన చేపట్టాలని, ఓబీసీల అభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ఓబీసీలకు కూడా చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని మండల కమిషన్ సిఫారసు చేసినా ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదని విమర్శించారు. మండల్ కమిషన్ సిఫారసులకు వ్యతిరేకంగా దేశంలో ప్రధాన రాజకీయ పార్టీలు ఉద్యమించి ఓబీసీలకు అన్యాయం చేశారని అభిప్రాయం వ్యక్తంచేశారు. సామాజిక వెనుకబాటుతనంపై పోరాటం అనేది ముందుగా వెనుకబడిన ప్రజల మెదళ్లలో మొదలవ్వాలని తన జీవితాంతం సామాజిక న్యాయంకోసం పోరాడిన నేత బీపీ మండల్ బీసీల ఆత్మగౌరవానికి ప్రతీకైన మండల్ విగ్రహాన్ని కేయూ జంక్షన్లో ఏర్పాటు చేస్తామని తెలియచేశారు.



# గొర్లకాపరులకు కుక్కలతో ప్రమాదం



**చెన్నారావుపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త**
జీవాలను నమ్ముకొని కుటుంబాలను పోషించుకొనే గొర్ల కాపరులకు ఊర కుక్కలతో ప్రమాదం పొంచిఉందని గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధూకర్ అన్నారు. మండలంలోని కోనాపురం గ్రామంలో పరికి లచ్చయ్య గొర్రెల మందపై కుక్కలు దాడి చేయగా ఆరు గొర్రెలు మృత్యువాత పడగా మరో 20కి గాయాలయ్యాయి. ఈ మేరకు పరికి మధూకర్ గ్రామానికి చేరుకొని మృతిచెందిన గొర్రెలను పరిశీలించి బాధితున్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రోజు రోజుకు కుక్కల బెడద పెరిగిపోతుందన్నారు. వీటి భారిన పడి ఎంతో మంది ప్రజలు గాయపడ్డారన్నారు. అలాంటిది గొర్రెలు, మేకల మందలపై దాడులు చేస్తున్నాయన్నారు. వీటిని నివారించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కాగా మృతిచెందిన గొర్రెల బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఇలానే ఊర కుక్కలను వదిలేస్తే రానున్న రోజుల్లో మరిన్ని ప్రమాదాలు జరుగుతాయన్నారు. అలాగే పశువుల సంరక్షణకు ఆసుపత్రిలో సరైన మౌళిక సదుపాయాలు సిబ్బందిని నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కుక్కల రాజు, పోగుల అశోక్, గోలి రాజు, పరికి అశోక్, బట్టమేకల కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గుడుంబా స్థావరాలపై దాడులు



**వెంకటాపురం(నూగూరు),ఆగస్టు25,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బెస్తాగూడెంలో గుట్టుగా గుడుంబా తయారీ, వంటకి సిద్ధంగా ఉంచిన బెల్లంపానకం స్థావరాలపై పోలీసులు, అబ్కారీ శాఖ సంయుక్తంగా శుక్రవారం నాడు దాడులు నిర్వహించారు. పోలీసుల రాకను గమనించిన తయారీదారులు అక్కడి నుండి పరారైయ్యారు. ఈదాడుల్లో దాదాపు రెండువేల లీటర్ల బెల్లం పానకం,ఇరవై లీటర్ల గుడుంబాను ద్వంసం చేశారు గుడుంబా తయారీకి ఉపయోగించే సామాగ్రి,డ్రమ్ములను స్వాదీనం చేసుకున్నారు.ఈసందర్భంగా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సిఐ రాజ్‌సమ్మయ్య మాట్లాడుతూ గుండుంబా తయారుచేసిన,వాటికోసం సామాగ్రిని విక్రయించిన అటువంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని గ్రామాల్లో ఎక్కడ గుడుంబా తయూరుచేసిన తమకు సమాచారం అందించాలని అటువంటి వారిపై చర్యలు తీసుకోని వివరాలు చెప్పిన వారి పేర్లను గోప్యతగా ఉంచుతాం అన్నారు.ఈదాడుల్లో సివిల్ ఎస్సై అర్.అశోక్,ఎక్సైజ్ ఎస్సై చందు,వెంకన్న స్ధానిక పోలీసు సిబ్బంది పాల్గోన్నారు.

## సమస్యలతో ఇబ్బంది పడుతున్నామంటూ తహసీల్దార్‌కు వినతి

**చెన్నారావుపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త**



పలు సమస్యలతో ఇబ్బంది పడుతున్నామంటూ మీ సేవా నిర్వాహకులు శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. రోజు రోజుకు నిత్యవసర ధరలు విద్యుత్ చార్జీలు, ఇంటర్నెట్ బిల్లు పెరుగుతుందన్నారు. దానికి అనుగుణంగా తమకు ఈ- సేవా కమీషన్లు రావడం లేదన్నారు. అంతేగాక గతంలో ఉన్నటువంటి సర్వీసులను మీ సేవా నుండి తొలగించారన్నారు. దీంతో మీ సేవలను నిర్వహించడం ఆర్థిక భారమైందన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి మీ సేవా నిర్వాహకులను ఆదుకునేలా చర్యలు చేప్టాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ములుక ఐలయ్య, సబ్బని రవి, రమేష్, ప్రసాద్, గోపిచంద్, తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గొండి మండల ఫోటోగ్రాఫీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**దుగ్గొండి, ఆగస్టు 25, ప్రభాతవార్త**



నర్సంపేట ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దుగ్గొండి మండల ఫోటోగ్రఫి అసోసియేషన్ కమిటీని డివిజన్ ఇంచార్జి మండల కార్తిక్‌గౌడ్ సమక్షంలో జరిగింది. మండల అధ్యక్షులుగా బత్తిని అనిల్, ప్రధాన కార్యదర్శి వేముల సాయిప్రసాద్, కోశాధికారిగా మామునూరి ప్రవీణ్, గౌరవ అధ్యక్షులుగా వేముల రాజు, కన్వీనర్ పైడిమల్ల కోటయ్యను నియమించారు. ఈ పథకంలో ఉన్న సభ్యులు తీవ్ర అనారోగ్యానికి గురై మరణించిన కూతురు వివాహ వేడుకలకు ఆర్థిక సాయం అందించే విధంగా ఈ పథకాన్ని రూపొందించారని తెలియజేస్తూ ప్రతి ఒక్కరు ఫోటో గ్రాఫర్ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పడాల మురళి, దుగ్గొండి ఫోటో గ్రాఫర్లు, కోరు శ్యామ్, గంజి భాస్కర్, గోసంగి అఖిల్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీపి మండల్ జయంతి వేడుకలు

**కాటారం, ఆగష్టు 25, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ పితామహుడు బీపి మండల్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బీపి మండల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్ మాటాడుతూ.. దేశంలో అత్యధిక ప్రజలు బీసీలుగా ఉండి రిజర్వేషన్‌లు లేక వెనుకబాటుకు గురవుతున్నారని గ్రహించి రిజర్వేషన్‌ల కోసం బీపి మండల్ అలుపెరుగని పోరాటం చేశారన్నారు. బీపి మండల్ పోరాట స్ఫూర్తిని మరువలేనిదని బీపసీలు ఆర్థికంగా ఎదగడానికి బీపి మండల్‌నే ముఖ్య కారకులని కొనియాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ దబ్బెట స్వామి, పిఏసిఎస్ డైరెక్టర్ రాజబాపు, కాటారం ఏఎంసీ డైరెక్టర్ మందల లక్ష్మారెడ్డి, యూత్ వైస్ ప్రసిడెంట్ ముక్తి తిరుపతి, నాయకులు వంగల రాజేంద్ర చారి, రజనికాంత్,



రవి, సురేష్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బిసీ సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జ్‌గా విజయగిరి

**-నియామక ఉత్తర్వులు జారీ చేసిన ఆర్.కృష్ణయ్య**

**-త్వరలో కాటారంలో బీసీల చైతన్యంకై భారీ సభ**



**మల్హర్‌రావు, ఆగష్టు 25, ప్రభాతవార్త**

జాతీయ బీసీ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్‌గా మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన విజయగిరి సమ్మయ్యను నియిమిస్తూ శుక్రవారం జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య విజయగిరి సమ్మయ్యకు నియామక పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా జిల్లాలో ఉన్న బీసీల సమస్యలను కృష్ణయ్యకు వివరించినట్లు సమ్మయ్య తెలిపారు. మంథనిలో బీసీలు చాలా వెనుకబడి ఉన్నారని, బీసీల చైతన్యం తెచ్చేందుకు కృషి చేయాలని, అన్ని బీసీ కులాల ఆధ్వర్యంలో కాటారంలో త్వరలోనే భారీ బహిరంగ సభ నిర్వహించాలని విజయగిరి సమ్మయ్యను ఆదేశించినట్లు తెలిపారు. బీసీల హక్కుల సాధన కోసం ఉద్యమం చేయడానికి ముందు ఉంటానని నాపై నమ్మకంతో జిల్లా ఇంచార్జ్‌గా బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకు, రాష్ట్ర అధ్యక్షులు ఎర్రం సత్యనారాయణకు, బీసీ కుల సంఘాల నాయకులకు విజయగిరి సమ్మయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## పాఖాల వాగువద్ద అధికారుల సర్వే



**చెన్నారావుపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త**

మండలంలోని పాఖాల వాగువద్ద ఇంజనీరింగ్ అధికారులు శుక్రవారం సర్వే చేప్టారు. మండలంలోని తిమ్మరాయినిపహాడ్ సమీపంలో పాఖాల వట్టెవాగు వద్ద చెక్‌డ్యామ్ వంతెన నిర్మాణానికి ప్రభుత్వం ఇటీవలే రూపాయలు వెయ్యి కోట్లు మంజూరి చేసింది. ఈ మేరకు సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులు మనితేజ మరికొంత మంది వాగు వద్దకు చేరుకొని పరిసర ప్రాంతాలు పరిశీలించారు. వాగు నిర్మాణానికి స్థల పరిశీలన చేపట్టి స్థానికులతో మాట్లాడారు. ఇట్టి సర్వే నివేదికను ప్రభుత్వానికి అందించి త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేవీఆర్ కన్సల్టెన్సీ బాధ్యులు స్థానికుడు కొండవీటి ప్రదీప్‌కుమార్, రెడ్డిమాస్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేస్తే తీవ్ర పరిణామాలు

**- మండల పార్టీ కన్వీనర్ కృష్ణారెడ్డి**

**చెన్నారావుపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త**

ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ అభివృద్ధి ప్రధాతగా పేరుగాంచిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి హెచ్చరించారు. వివిధ సంక్షేమ పథకాలు కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యే అవినీతి అక్రమాలను ప్రోత్సహిస్తున్నాడంటూ మండలంలోని జల్లి గ్రామానికి చెందిన తొగరు చెన్నారెడ్డి స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు దీక్ష చేపట్టి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇట్టి విమర్శలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గత పాలకుల కంటే ప్రస్తుతం ఎమ్మెల్యే పెద్ది హయాంలోనే నియోజకవర్గంలో అభివృద్ధి ఫలాలు కనిపిస్తున్నాయన్నారు. అలాంటి ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలే తప్పా ఇలా ఎమ్మెల్యేలపై అసత్యపు ఆరోపనలు చేయడం సరికాదన్నారు. ఎవరు ఎన్ని దీక్షలు చేసి ఆరోపణలు చేసినా నర్సంపేట ఎమ్మెల్యేగా సుదర్శన్‌రెడ్డి రెండోసారి అధిక మెజారిటీతో గెలుపొందడం ఖాయమన్నారు.

## వ్యాదుల నివారణకు చర్యలు వేగవంతం

**నెక్కొండ, ఆగస్టు 25, ప్రభాతవార్త**



సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డా.మధు సూధన్ అన్నారు. నెక్కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ముదిగొండ దీక్షకుంట్ల గ్రామాల్లో ఇటీవల పలువురికి డెంగ్యూ వ్యాదిసోకింది. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఆదేశాల మేరకు పిహెచ్చి ఆధ్వర్యంలో రెండు గ్రామాలల్లో శుక్రవారం దోమల మందు పిచికారి చేశారు. ఈ కార్యక్రమాన్ని తనీఖీ చేసేందుకు ప్రోగ్రాం అధికారులు గ్రామాలను సందర్శించారు. వ్యాదుల పరిశుద్ధ్య నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలుసుకున్నారు. సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రోజువారి జ్వర సర్వే చేపట్టి రోగులను గుర్తించి మందులు పంపించాలన్నారు. అలాగే గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. కాగా ముందుగా ప్రోగ్రాం అధికారి, ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సబ్ యూనిట్ మలేరియా అధికారి నంద, సూపర్వైజర్లు యాకస్వామి, సిబ్బంది రవిచందర్‌రెడ్డి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలోకి చేరికల వెల్లువ



**నెక్కొండ, ఆగస్టు 25, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వేల సంఖ్యలో పార్టీలో చేరుతున్నారని నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ముదిగొండ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలోకి మాజీ సర్పంచ్ జక్కుల స్వరూప అశోక్, వార్డు మెంబర్లుతో పాటు ముప్పై కుటుంబాలు కాంగ్రెస్‌పార్టీని వీడి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపి పార్టీ కండువాతో పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమేష్, జడ్పిటిసి సరోజహరికిషన్, చెన్నారావుపేట ఫ్యాక్స్ ఛైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపిపి జక్క అశోక్, సంగాని సూరయ్య, సర్పంచ్ కోర్లపాటి ప్రభాకర్, శైలజా, వీరసింగ్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## ఓటర్ జాబితా సవరణపై దిశా నిర్దేశం



**కాటారం, ఆగష్టు 25, ప్రభాతవార్త**

టిపిపి ఆదేశాల మేరకు కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో 36బూత్‌లలో బిఎల్ఏలను నియమించినట్లు శుక్రవారం తెలిపారు. ప్రతి బూత్‌లో ఓటరు జాబితా సవరణ గురించి దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు. బిఎల్ఏలకు బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ముద్రించిన పోస్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఇట్టి పోస్ట్ కార్డులను ప్రతి ఒక్క కార్యకర్త పోస్ట్ చేయవలసిందిగా కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు రఘురాం నాయక్, అంగజాల అశోక్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షుడు శివాసాయి, మాజీ ఎంపిపి రాజనర్సయ్య, నాయకులు కిరణ్,ముద్దం బాపు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు**

**కాటారం, ఆగష్టు 25, ప్రభాతవార్త**

18సంవత్సరాలు నిండిన యువతకు, వయోజనులై ఓటరు జాబితాలో పేరు నమోదు కానీ వారి కొరకు నేడు, రేపు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఓటరు నమోదు కొరకై దరఖాస్తులు పోలింగ్ ప్రాంత బిఎల్ఓకు గాని, తహశీల్దార్ కార్యాలయం నందు గానీ, మీసేవా నందు నమోదు చేసుకోవాలని తహశీల్దార్ నాగరాజు తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని సంబంధీకులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## అరెస్ట్‌లతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరు



**కాటారం, ఆగష్టు 25, ప్రభాతవార్త**

అక్రమ అరెస్ట్‌లతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి అన్నారు. శుక్రవారం బిజేపి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతున్న బిజేపి నాయకులను అడ్డుకొని పోలీసులు అరెస్ట్ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఇచ్చినటువంటి వాగ్దానాల హామీలను మోసగిస్తున్నారన్నారు. అరెస్ట్ అయిన వారిలో బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, ప్రధాన కార్యదర్శులు గంట అంకయ్య, పూసాల రాజేంద్ర ప్రసాద్, బిజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగే రంజిత్ కుమార్, మండల కార్యదర్శి బొంతల రవీందర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

# సెక్టోరల్ అధికారులు విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి



ప్రభాతవార్త- హన్మకొండ:

రాభోయే ఎన్నికల్లో సెక్టోరల్ అధికారులు తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సీపీ రంగనాథ్‌తో కలిసి కలెక్టర్ సెక్టోరల్ పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి 42 మంది సెక్టోరల్ అధికారులను నియమించామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో సెక్టర్ అధికారులు విధులు చాలా ప్రాముఖ్యతతో ఉంటాయని ఇప్పటి వరకు అనేక ఎన్నికలు నిర్వహించినప్పటికి ఎలాంటి అసత్వం, నిర్లక్ష్యం లేకుండా ఎప్పటికప్పుడు ఎన్నికల కమీషన్ నుంచి వచ్చే మార్గదర్శకాలను పాటిస్తూ రాభోయే ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు సమాయత్తం కావాలని కలెక్టర్ అన్నారు. పోలింగ్ నిర్వాహణకు ముందు సెక్టార్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల రూట్ మ్యాప్‌ను పరిశీలించాలని, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌళిక వసతుల కల్పన పరిశీలించాలని నూతన పోలింగ్ కేంద్రాలను విస్తృత ప్రచారం కల్పించాలని, ఎంసిసి నిబంధన ఉల్లంఘునపై నిఘా ఉంచాలని తెలిపారు. పోలింగ్‌కు ముందు నిర్వహించే ఓటరు సవరణ షెడ్యూల్‌పై ప్రస్తుత ప్రచారం నిర్వహించాలని అధికారి వద్ద ఉన్న ఓటరు జాబితాలో పేర్లు చేసుకునే విధంగా ఓటర్లకు సమాచారం అందించాలని ఈవిఎం వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్, ఆర్డీవోలు రమేష్‌కుమార్, శ్రీనివాస్, ఇండస్ట్రీస్ జీఎం హరిప్రసాద్, పోలీస్ ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం మా ఏజెండా

ప్రభాతవార్త- హన్మకొండ:

బిఆర్ఎస్ ప్రభుత్వ ఎజెండా అభివృద్ధి సంక్షేమమే అని ప్రభుత్వ చీఫ్‌విప్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. 60వ డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు చీఫ్‌విప్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని అనేక కాలనీలో అనేక సమస్యలు ఉన్నప్పటికి ప్రతి శుక్రవారం ప్రజలతో



ముఖాముఖి కారన్యక్రమాలు చేయడం జరుగుతుందని, అధికారులతో ఎప్పికటిప్పుడు చర్యలు జరిపి పట్టణాభివృద్ధి శాఖ మాత్యులు కేటీరామారావు సహకారంతో ఎప్పటికప్పుడు నగరాభివృద్ధికి కావలసిన నిధులను తీసుకువచ్చి నగర అభివృద్ధి కోసం పాటుపడడం జరుగుతుందని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. అందులో భాగంగా ఈ శుక్రవారం 67వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ అభినవ్ భాస్కర్ ఆధ్వర్యంలో కాలనీ పెద్దలు అందరితో కలిపి పలు సమస్యలపైన చర్చించి, 30 సంవత్సరాల నుంచి ఉన్నటువంటి రోడ్డు వెడల్పు, డ్రైనేజీ సమస్యను వడ్డెపల్లి పరిసర ప్రాంతాలు ఉంటాయి. స్థానిక కార్పొరేటర్ దాస్యం అభినవ్, భాస్కర్, డివిజన్ అద్యక్షులు రామరాజు,నాయకులు, పాల్గొన్నారు.

## కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులను పర్యవేక్షించిన కూడా చైర్మన్ కలెక్టర్, వైస్ చైర్మన్



ప్రభాతవార్త- హన్మకొండ:

కాళోజి కళాక్షేత్రాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా నిర్మిస్తోందని పనులు సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ అన్నారు. కాళోజి పనులను శుక్రవారం సాయంత్రం ఆయన కలెక్టర్ సిక్తాపట్నాయక్, కూడా వైస్ చైర్మన్, మున్సిపల్ కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషాతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కాళోజి కళాక్షేత్రం పనుల్లో వేగం పెంచాలని కూడా అధిఆకరులకు కాంట్రాక్టర్లకు సూచించారు. సాధ్యమైంతన త్వరగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. కాళోజి కళాక్షేత్రం నిర్మాణంలో కేసిఆర్, కాళోజి మిత్రమండలి వారి సలహాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ఆడిటోరియం, ఎంట్రెన్స్, సౌండ్ సిస్టమ్ సీట్టింగ్ పనుల్లో ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని కోరారు. పనులను విభజించుకొని సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో సీపీవో అజిత్‌రదెడ్డి, ఈఈభీమ్రావ్, కాళోజి ఫౌండేషన్ సభ్యులు ఎన్ఆర్ విద్యార్థి శ్రీనివాస్‌రావు, కూడా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మన ఆలోచన విస్తృతంగా ఉండాలి

– కేయూ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్



ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 25 ప్రభాతవార్త :

మన ఆలోచన విస్తృతంగా ఉండాలని కేయూ వైస్‌ఛాన్సలర్ ఆచార్యతాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ బీసీసెల్ సంచాలకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు అధ్యక్షతన విశ్వవిద్యాలయ ఆడిటోరియం ప్రాంగణంలోని మహాత్మా జ్యోతిరావుపూలే సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ సోసల్ ట్రాన్స్ఫర్మేషన్ కార్యాలయంలో బీసీసెల్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 105వ బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జయంతి సభకు ముఖ్య అతిథిగా హాజరై బోధనా బోధనేతర సిబ్బంది పరిశోధకులు, విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ప్రతీ ఒక్కరూ సామాజిక అంశాలపై స్పందించి ప్రశ్నించాలని అన్నారు. సంస్కరణలు, రిజర్వేషన్‌ల పితామహుడు బీపీ మండల్‌ను అభివర్ణించారు. బీసీలలో ఐక్యత, రాజకీయ చైతన్యం అవసరం అన్నారు. బ్రిటీష్ కాలంలోనే సాహూ మహారాజ్ బీసీలకు రిజర్వేషన్ ప్రతిపాదించి అమలు చేశారన్నారు. శ్రమ దైవంతో సమానం అని, 76సంవత్సరాల స్వాతంత్ర భారతంలో బీసీకులాలు ఎన్నో ఒడిదొడుకులు ఎదురుకోనున్నాయన్నారు. ఎన్నో కమిషన్‌లు బీసీల ఆర్థిక, సామాజిక సమస్యలపై రిపోర్టులు అందచేస్తాయన్నారు. ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ సంయోజకులుగా వ్యవహరించారు.

# వైభవంగా వరలక్ష్మి వ్రతాలు

పరకాల, ఆగస్టు 25, ప్రభాతవార్త

వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు.శ్రావణ మాసంలో వచ్చే రెండవ శుక్రవారాన్ని వరలక్ష్మి వ్రతంగా జరుపుకోవడం అనాదిగా వస్తున్న ఆనవాయితి.శుక్రవారం తెల్లవారు జామున నిద్రలేచి ఇంట్లోని మహిళలు,ఆడపిల్లలు తలస్నానం నమాడి,సాంప్రదాయ నూతన వస్త్రాలను ధరించి పూజామందిరాలను అలంకరించుకున్నారు.ఈ సందర్భంగా పట్టణంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.వరలక్ష్మీ వ్రతాన్ని పురష్కరించుకుని ఆలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు.

### పైలధరలకు రెక్కలు...

మల్లెపూలు గురువారం కిలో రూ.400 ఉండగా శుక్రవారం రూ.600 పలికింది.అలాగే చామంతి పూలు రూ.600 నుంచి రూ.800 వరకు విక్రయించారు.బంతిపూలు రూ.200, గులాబీ కిలో రూ.800 చొప్పున పలికాయి. వాటితో పాటుగా దండల ధరలు సైతం అమాంతం కొండెక్కి కూర్చున్నాయి.

### పండ్ల ధరలు సైతం పైపైనే....

మార్కెట్‌లో పండ్ల ధరలకు సైతం ఒక్కసారిగా రెక్కలొచ్చాయి.వరలక్ష్మీ వ్రతం రోజున మహిళలు వాయినాలు ఇవ్వడం పరిపాటి.అందులో ఒకటీ,రెండు పండ్లు జతచేసి వాయినాలు ఇవ్వడం ఆనవాయితీ.అందులో భాగంగా వాటిని కొనుగోలు చేయడానికి వచ్చిన మహిళలు వాటి



ధరలు చూసి అవాక్కయ్యారు. సాధారణ అరటిపండ్లు డజను రూ.50కు విక్రయించగా వాటిని శుక్రవారం రూ.80కు తక్కువ లేదంటూ వ్యాపారులు తెగేసి చెప్పి విక్రయాలు చేశారు.అలాగే ద్రాక్ష సాధారణ రోజుల్లో రూ.200 పలికితే రూ.300లుగా వినిపించింది.అదేవిధంగా బత్తాయి, దానిమ్మ, జామ, యాపిల్ ధరలు కూడా సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయి.




## రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి, ఆగస్టు 25, ప్రభాతవార్త

టిపిసిసి అధ్యక్షులు అనుముల రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శుక్రవారం రాయపర్తి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉల్లెంగుల యాదగిరి, వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గబ్బెట బాబులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారిని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని రేవంత్‌రెడ్డి సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసిన నరుకుడు వెంకటయ్య



రాయపర్తి, ఆగస్టు 25, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా నరుకుడు వెంకటయ్య శుక్రవారం స్టీరింగ్ కమిటీ పిఆర్వోకు దరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నాయకులు బట్టి విక్రమార్క, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్‌రావు, పిసిసి ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నాగరి ప్రీతంల దివెనలతో వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు గుజ్జ రవీందర్‌రెడ్డి, జిల్లా నాయకులు గజ్జెల సదయ్య, కట్రియాల గ్రామ కమిటీ అధ్యక్షుడు బండారి సతీష్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

## పరకాల సెగ్మెంట్ తెర మీదికి కొండా !

-దరఖాస్తు చేసిన అనుచరుడు

(పరకాల-ప్రభాతవార్త)

పరకాల అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి మాజీ ఎమ్మెల్యే కొండా మురళీధర్ రావు బరిలో నిలువాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన రమేష్ అనే వ్యక్తి గాంధీ భవనంలో దరఖాస్తు సమర్పించిచట్లు తెలిసింది.ఈ మేరకు ఈ విషయమై పరకాలలో చర్చనీయంశంగా మారింది.దీంతో పరకాలలో రాజకీయం రసవత్తరంగా మారనుందని చర్చించుకుంటున్నారు తాజాగా ఒక అధ్యాపకుడు కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయడానికి దరఖాస్తు అందజేయడం విశేషం.కాగా బిఆర్ఎస్‌కు ధీటైన అభ్యర్థిని ఖరారు చేయాలని పార్టీ అధిష్టాన వర్గం ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

## మీసేవ డిమాండ్లను పరిష్కరించాలి



పరకాల, ఆగస్టు 25, ప్రభాతవార్త

మీసేవ కేంద్రాల నిర్వాహకుల డిమాండ్లను పరిష్కరించాలని స్థానిక తహసిల్ధార్‌కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ సేవ కుటుంబ సభ్యులకు హెల్త్ ఇన్స్యూరెన్స్ వర్తింపచేయాలని కోరారు.మీ సేవ కమిషన్స్ పెంచాలని డిమాండ్ చేశారు.ప్రతి ఏడాది రెన్యువల్ ఫీజు తొలగించి,సర్వీసులు పెంచి ఉచిత కరెంటు,ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పల్నాటి రాజేందర్, నారగాని రమేష్. వేముల రాజేందర్, వెంకట్ రెడ్డి, పుల్లూరి సునీల్, సామల రంజిత్ పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**నర్సంపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త**
నర్సంపేట పట్టణంలో బహుజన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలు సర్వాయి పాపన్న విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పాకాల సెంటర్‌లో గత సంవత్సరం ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్టాపన శుక్రవారం నాటికి సంవత్సరం పూర్తి కావడంతో పాపన్న విగ్రహ కమిటీ, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ ఆధ్వర్యంలో మొదటి వార్షికోత్సవ వేడుక, జయంతి ఉత్సవాలను వైభవంగా జరిపారు. గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ వరంగల్ జిల్లా కమిటీతో పాటు నర్సంపేట డివిజన్‌లోని నర్సంపేట నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపురం, నెక్కొండ, చెన్నారావుపేట మండలాల నుండి మోకుదెబ్బ నాయకులు, గౌడ కులస్తులు భారీగా హాజరయ్యారు. విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్ అధ్యక్షతన జరగగా అధ్యక్షులు సోల్తీ సారయ్య గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం గౌడ కులస్తులు బహుజనులు ఐక్యతతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ కోశాధికారి ఊడుగుల శ్రీనివాస్ గౌడ్, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు గోపగాని వెంకటేశ్వర్ గౌడ్, గౌరవ అధ్యక్షులు అరెల్లి శ్రీనివాస్ గౌడ్, బహుజన ఐక్యవేదిక కో కన్వీనర్ డాక్టర్ ఉదయ్ సింగ్, కౌన్సిలర్లు శీలం రాంబాబు గౌడ్, మోకుదెబ్బ డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, శీలం వీరన్న గౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, రామగొని సుధాకర్ గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, మచ్చిక రాజు గౌడ్, బూర హేమచంద్ గౌడ్, పంజాల వెంకట్ గౌడ్,



దొంతి సంతోష్ గౌడ్, జూలూరి హరిప్రసాద్ గౌడ్, కల్లేపు వెంకటనారాయణ గౌడ్, జూనూరి నరేష్ గౌడ్, నల్లబెల్లి, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం, చెన్నారావుపేట మండలాల మోకుదెబ్బ అధ్యక్షులు పెరుమాండ్ల రాజ్‌కుమార్ గౌడ్, తడుక కొమురయ్య గౌడ్, బొడిగే మల్లేశం గౌడ్, వడ్లకొండ రాజ్ కుమార్ గౌడ్, ఏరుకొండ సదానందం గౌడ్, బహుజన ఐక్యవేదిక నాయకులు పెండెం భాస్కర్, జీవుల సాగర్, స్వేరోస్ రఘుపతి, ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు బిసి సంఘం నాయకులు డ్యాగల శ్రీనివాస్ పలువురు గౌడ కులస్తులు, పాల్గొన్నారు.




## అర్హులందరికీ బీసీ బంధు అందచేయాలి

**నెక్కొండ, ఆగస్టు 25, ప్రభాతవార్త**



బీసీ బంధు కోసం అర్జీ పెట్టుకున్న ప్రతి ఒక్కరికి బీసీ బంధు అందించాలని నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ డిమాండ్ చేశారు. నెక్కొండ మండలంలో దాదాపు 963 మంది బీసీ బంధు కోసం అప్లై చేసుకోగా నామమాత్రంగా సొంత పార్టీ కార్యకర్తలకే అందించుకోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ సంక్షేమ పథకం అయినా ప్రజా సంక్షేమం కోసం ఉండాలే తప్ప సొంత పార్టీ కార్యకర్తల ఆర్థిక అభివృద్ధి కోసం మాత్రమే ఏర్పాటు చేసినట్టు పథకాలను అమలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. సొంత పార్టీ కార్యకర్తలపై అధికార పార్టీ నాయకులకు అంత ప్రేమ ఉంటే అధికార పార్టీ నాయకులు వారి యొక్క సొంత ఆస్తులను అమ్ముకొని కార్యకర్తలకు సాయం చేసుకోండి అంతేతప్ప ప్రజలు కట్టిన పన్నులను తమ ఇష్టారాజ్యంగా సొంత పార్టీ కార్యకర్తల లబ్ధికోసం పంచుతామంటే కాంగ్రెస్ పార్టీ ఊరుకోదని హెచ్చరించారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ సెల్ కార్యదర్శి రాచకొండ రఘు, నెక్కొండ మాజీ ఉప సర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, యూత్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ బండి శివకుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రావులమైపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సింగం ప్రశాంత్, వార్డు సభ్యులు పోలిశెట్టి భాను, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతిపత్రం అందించిన మీసేవ కేంద్రాల నిర్వాహకులు

**నర్సంపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త**



నర్సంపేట మండల కేంద్రంలో మండలంలోని అన్ని మీసేవ నిర్వహకులు తహసీల్దార్‌కి మీ సేవా సమస్యలపై వినతిపత్రం అందించారు. మీ సేవ నిర్వహకులు మాట్లాడుతూ మీసేవ ద్వారా 2017 డిసెంబర్ నాటికీ 10 కోట్ల లావాదేవీలు జరగడంతో ఐటీ రంగానికి కేంద్ర స్థాయిలో గుర్తింపు వచ్చింది తప్ప 10 కోట్ల లావాదేవీలు చేసిన వారికీ ప్రయోజనం లేకుండా పోయింది. మీ సేవ కుటుంబ సభ్యులకు హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింపచేయాలి, మీ సేవ కమిషన్స్ పెంచాలి, ప్రధానంగా గతంలో లాగా బ్యాంక్ నుండి రైతులకు ఋణం పొందెందుకు పహానీలు, ఆర్ఓఆర్ సర్వీసెస్‌లు పునరుద్ధరించాలి, అలాగే ధరణి సర్వీసులను కేవలం మీ సేవలలో మాత్రమే వర్తింపచేయాలని ప్రభుత్వం మీ సేవ సమస్యలను పరిష్కరించకపోతే సమ్మె దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మీ సేవ నిర్వాహకులు సంతోష్ కుమార్, సలీం జాఫర్, ప్రవీణ్, మోహన్, పూర్ణ చందర్, శివకుమార్, సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి నేతలకు ఎన్నికల్లో గుణపాఠం తప్పదు

**చెన్నారావుపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త**



సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో అవినీతి అక్రమాలను ప్రోత్సహిస్తున్న నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితో పాటు మరికొంత మందికి వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని తొగరు చెన్నారెడ్డి అన్నారు. దళిత, బీసీబందు, మైనార్టీబందు వంటి కార్పొరేషన్‌లో లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలంటూ స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు చేపట్టిన ఆందోళన దీక్ష శుక్రవారం నాటికి మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత అని చెప్పుకునే ఎమ్మెల్యే అవినీతిని పెంచి పోషిస్తున్నాడన్నారు. కేవలం ఎన్నికల్లో లబ్ధికోసమే కులాల మధ్య చిచ్చుపెడుతున్నారన్నారు. పారదర్శకంగా చేయాల్సిన లబ్ధిదారుల ఎంపిక పూర్తి లోపబయిష్టంగా మారిందన్నారు. అంతేగాక అవినీతిని ప్రశ్నించే వ్యక్తులను అధికార పార్టీ నాయకులు బెదిరించడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి బెదిరింపులకు ఎన్నడు బయపడేది లేదన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేపట్టాలని లేని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఎమ్మెల్యే వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమణిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకింది శివకృష్ణ, మంద శంకర్, వంగపల్లి రాజు, నూనె స్వామి, ఎండి సుభాన్, మాదాసి దేవేందర్, మాదాసి సునిల్, మాదాసి రాజేందర్, రాజు, ఆకులపల్లి అజయ్ తదితరులు ఉన్నారు.

## దళిత బందు ఎంపికలో అవకతవకలు


**చెన్నారావుపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త**



మండలంలోని పాతముగ్ధంపురం గ్రామంలో దళితబందు పథకం లబ్ధిదారుల ఎంపికలో అవకతకవలు నెలకొన్నాయని స్థానిక దళితులు పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక గ్రామ పంచాయతీ వద్ద శుక్రవారం పలువురు బాదితులు నిరసన వ్యక్తం చేశారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగడం లేదని గ్రామ సర్పంచ్ భర్త ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని అన్నారు. అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయకుండా కేవలం అధికార పార్టీ వ్యక్తులకే ఇస్తున్నారన్నారు. దీనిపై అధికారులు విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, మేకల పెద్దస్వామి, మాదాసి దేవేందర్, మాదాసి రమేష్, సునీల్ రాజేందర్, చింటు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మివ్రత వేడుకలు

**నల్లబెల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త**
శ్రావణ మాసం మొదటి శుక్రవారాన్ని వరలక్ష్మి శుక్రవారంగా పేర్కొంటూ మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలు భక్తి శ్రద్దలతో వరలక్ష్మివ్రత వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో మహిళలు పసుపుతో తయారు చేసిన లక్ష్మిమాత ప్రతిమను ఏర్పాటు చేసుకొని ఆ ప్రతిమకు కుంకుమ పూజలు అభిషేకం, అర్చనలు, చేశారు. మహిళలు ఒకరికి ఒకరు పసుపు కుంకుమలతో పాటు పచ్చి పప్పుది నుసులు, పండ్లు, పువ్వులు వాయనంగా పంచు కున్నారు. ప్రత్యేకంగా దేవాలయ అర్చకులు శ్రీనివాస్‌శర్మ శ్రావణ శుక్రవారం సందర్భంగా శివలింగానికి అర్ధనాధిశ్వరుని వేశాదారణతో అలంకరించారు. ప్రసాద వితరణ చేపట్టారు.



## ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

**నల్లబెల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త**



ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మేడపల్లి గ్రామానికి చెందిన మొలుగు సుదర్శన్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే పెద్ది అందజేశారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ గతంలో ఉన్న ఆరోగ్యశ్రీ పథకంలోని మూడు లక్షల నుండి ఐదు లక్షల వరకు చికిత్స చేయించుకునేందుకు ముఖ్యమంత్రి కేసిఆర్ మరోమారు అవకాశం కల్పించాడని ఆయన గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గంలోని ప్రజలకు అనారోగ్యంతో గురైన వ్యక్తులకు చికిత్స అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధిని అందించడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమమే, ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. వీరి వెంట మాజీ ఎంపిపి బానోతు సారంగపాణి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి కోటిలింగాచారి, మేడపల్లి సర్పంచ్ లావుడ్య తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ యాదిసభ గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న సంఘాల నాయకులు

**నల్లబెల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త**



ఈ నెల 27 ఆదివారం నర్సంపేట పట్టణంలో జరిగే ప్రజాయుద్ధ నౌక గద్దరన్న యాదిసభను విజయవంతం చేయాలని వివిధ సంఘాలు పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండు కూడలిలోని అంబేద్కర్ విగ్రహం ముందు గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన ప్రజాగాయకుడు గద్దర్ మరిచిపోలేని మహనీయుడని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలు, సంఘాల నాయకులు, బొడిగె సమ్మయ్య, దామ సాంబయ్య, తడుక అశోక్‌గౌడ్, పరికి కోర్నేల్, బొట్ల నరేష్ తదితరులు పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

**నర్సంపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త**



పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఏబీఎస్ఎఫ్, యూఎఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎఫ్‌డీఎస్ సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, యూఎఫ్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిళిచర్ల సందీప్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజురియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే నర్సంపేట డిగ్రీ, పీజీ, ఫార్మసి, బిటెక్, ఎంటెక్ విద్యార్థులకు ఫీజురియంబర్స్మంట్ వచ్చేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లి విద్యార్థులకు న్యాయం చేసేవిధంగా చూస్తానని విద్యార్థి సంఘాల నాయకులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీఎస్ మార్త నాగరాజు, పీడీఎస్‌యూ కొమ్ముక రవి పాల్గొన్నారు.

## ములుగులో గోవింద్ నాయక్ ఆత్మీయ సమ్మేళనం



**ములుగు, ఆగస్టు 25, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ ములుగు జిల్లా కేంద్రంలో తన మద్ధతుదారులతో శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం బిఆర్ఎస్ పార్టీలో ఉద్యమ కాలం నుండి సీనియర్ నాయకుడిగా ఉంటూ ఉద్యోగానికి రాజీనామా చేసి రాష్ట్రం వచ్చేంత వరకు పోరాడనని అన్నారు. 2004లో ఎంఎల్ఏ టికెట్ ఆశించానని, అప్పుడు కాంగ్రేస్ పార్టీలో పొత్తులో భాగంగా టికెట్ పొడెం వీరయ్యకు ఇవ్వడం జరిగిందని, 2009 లో మళ్లీ టికెట్ అడగ్గా సీతక్క ఇచ్చారని, 2014 లో రాష్ట్రం సాధించుకున్నాక టికెట్ అడిగానని, అప్పుడు అజ్మీర చందూలాల్‌కు టికెట్ ఇవ్వగా ఆయనను భారీ మెజార్టీతో గెలిపించుకున్నామని తెలిపారు. 2018 లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ నుండి టికెట్ అడగ్గా మళ్లీ చందూలాల్‌కే టికెట్ ఇచ్చారని, ప్రస్తుతం 2023 ఎన్నికలో టికెట్ ఇవ్వమని అడగ్గా బడే నాగజ్యోతికి ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. తకార్యక్రమంలో ఏటూరునాగారం సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఖాజా పాషా, మహేష్ కుమార్, వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవ రెడ్డి, ఎంపీటీసీ అల్లీ శ్రీనివాస్, కోట నర్సింహరాములు, మంగపేట మండలం నుండి పీఏసీఎస్ డైరెక్టర్ లక్ష్మణ్ రావు, గ్రామపార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రావు, గోవిందరావుపేట మండలం నుండి సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు భూక్య మోహన్ రాథోడ్, మేడారం బోర్డు డైరెక్టర్ లకావత్ చందూలాల్, నాయకులు తలశీల ప్రసాద్ రావు, లకావత్ నర్సింహ, గట్టయ్య, ములుగు మండలం నుండి మండల అధికార ప్రతినిధి ముడతనపల్లి మోహన్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు భూక్య పాప, హట్కర్ కల్పన రూప్ సింగ్, సర్పంచ్ యాకూబ్, తిరుపతి, నాయకులు దేవేందర్, సోమ్లా, మాజీ ఎంపీపీ భూక్య మంజుల మురళి, ఆత్మ చైర్మన్ గడ్డమీది భాస్కర్, ఓదెలు, భూక్య అమర్ సింగ్, పోరిక సదర్ లాల్, లక్ష్మీనారాయణ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కనీస సౌకర్యాలు కల్పించని ప్రిన్సిపాల్

**అధ్యక్షులు గుగులోత్ రమేష్ నాయక్**
**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి**




**ములుగు, ఆగస్టు 25, ప్రభాతవార్త :**
మండలంలోని మల్లంపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో కనీస వసతులు కరువయ్యాయని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుగులోత్ రమేష్ నాయక్, జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి అన్నారు. మల్లంపల్లి పాఠశాల గేటు మందు వారు శుక్రవారం ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలు తెరిచి మూడు నెలలు కావస్తున్నా విద్యార్థుల సౌకర్యాలను పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. త్రాగడానికి నీళ్ల లేవని, మరుగుదొడ్లు పనిచేయడం లేదని, పాఠ్య పుస్తకాలు రాలేదని వారు తెలిపారు. విద్యార్థుల ఇబ్బందులను తీర్చాల్సిన ప్రిన్సిపాల్ పట్టించు కోవడం లేదని అన్నారు. భోజనంలో పురుగులు వస్తున్నాయని, దోమలు, ఈగల వలన విద్యార్థులకు జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలు తీర్చాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు పేర్కొన్నారు.

## బిఆర్ఎస్‌పై తిరుగుబావుటా?

**కమలంగూటికి ప్రహల్లాద్?**
**ములుగులో బిఆర్ఎస్ విజయం కలేనా**
**ఏపార్టీలోకి వెళ్ళినా సహకరిస్తామంటున్న సీనియర్లు**



**మంగపేట ఆగస్టు25, ప్రభాతవార్త**
ములుగు నియోజక వర్గంలో రోజు రోజుకీ రాజకీయ పరిణామాలు మారుతున్నట్లు కనిపిస్తుంది. ములుగు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ దారెటు ఆయన నిర్ణయంపై తీవ్ర ఉత్కంఠత నెలకొంది. ఆయన అధికార పార్టీపై తిరుగు బావుటా ఎగురవేస్తారని తెలుస్తుంది. త్వరలోనే బీజేపీ గూటికి చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అయితే వారు స్పష్టమైన హామీ ఇస్తేనే బీజేపీలోకి వస్తారని ఆయన సన్నిహితులు పేర్కొంటున్నారు. గత 5సంవత్సరాలుగా బిఆర్ఎస్‌లో ప్రహల్లాద్ స్థాన మేమిటో పార్టీ చెప్పాలని ఆయన అనుచరులు ప్రశ్నిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఉంటే ఆయన రాజకీయ మనుగడకే ప్రమాధమని ఏపార్టీలోకి వెళ్ళినా ఎమ్మెల్యేగా గెలిపించు కుంటామని, ఇండిపెండెంట్‌గా పోటీ చేసినా ప్రహల్లాద్‌ను గెలిపించు కుంటామని, ప్రహల్లాద్‌కు నష్టం చేసిన పార్టీకి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్తామని కొందరు పార్టీ సీనియర్లు హెచ్చరి స్తున్నారు. ఇప్పటికే తన తనుచరులతో, అభి మానులతో వరుస సమావేశాలు నిర్వహి స్తున్నారు. బీజేపీలోకి రావాలని బీజేపీ రాష్ట్ర నాయకులు ఆహ్వానం పంపినట్లు సమాచారం అయితే తనకు ములుగు ఎమ్మెల్యే టికెట్ ఇస్తేనే పార్టీలోకి వస్తాను అని ప్రహల్లాద్ చెప్పినట్లు సమాచారం. బీజేపీలో టికెట్ ఇవ్వకుంటే ఇండిపెండెంట్‌గా పోటీ చేయడానికి సన్నద్ధం కావాలని పార్టీ నాయకులు ఒత్తిడి చేస్తున్నారు. చందూలాల్‌కి ములుగు నియోజక వర్గంలో ఆదరణ ఉందని ఏపార్టీలోకి వెళ్ళినా, ఇండిపెండెంట్‌గా పోటీ చేసినా గెలిపించుకుంటామని కొందరు నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## సోషల్ మీడియా ఇంచార్జ్‌గా చిలువేరు మహేష్

**కాటారం, ఆగస్టు 25, ప్రభాతవార్త**
బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల సోషల్ మీడియా ఇంచార్జ్‌గా కాటారం మండలకేంద్రానికి చెందిన చిలువేరు మహేష్‌ను నియమించినట్లు బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్ శుక్రవారం తెలిపారు. ఈమేరకు మహేష్‌ను బిఆర్ఎస్ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ దబ్బె స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మందల లక్ష్మారెడ్డి, ఉన్నారు.

## రెవెన్యూ డివిజన్‌గా కాటారం

**-ఉత్తర్వులు జారీ చేసిన ప్రిన్సిపాల్ సెక్రటరీ**

**కాటారం, ఆగష్టు 25, ప్రభాతవార్త**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం, మహదేవపూర్, మహాముత్తారం, మల్హర్‌రావు, పలిమెల ఐదు మండలాలను కలుపుకొని ప్రభుత్వం కాటారంను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసింది. శుక్రవారం తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. భూపాలపల్లి రెవెన్యూ డివిజన్‌లో ఉన్న ఐదు మండలాలకు కేంద్ర బిందువైన కాటారంను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మాదిగల ఉద్యమం పట్ల వివక్షత



**వెంకటాపురం(నూగూరు), ఆగస్టు 25, ప్రభాత వార్త:**
మండల కేంద్రంలోని స్థానిక అర్అండ్‌బి అతిథి నివాసం అవరణలో మాదిగ జేఏసి ములుగు జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశం శుక్ర వారం నాడునిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా మాదిగజేఏసి జిల్లా అద్యక్షుడు అంబాల మురళి హాజరైయ్యారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ మూడు దశాబ్దలుగా చేస్తున్న మాదిగల ఉద్యమం పట్ల అగ్రవర్ణం భావజాలంతో ఉన్నా రాజకీయపక్షాలు వివక్షత చూపుతున్నాయి అని తెలంగాణ ఉద్యమంలో మాదిగలపై, ఉమ్మడి రిజర్వేషన్ వర్గీకరణ ఎంతో ప్రేమ చూపిన కేసిఆర్ అధికారంలోకి రాగానే మార్చిపోయారు అని అసెంబ్లీ సాక్షిగా నేనే ఉద్యమం చేస్తాను అన్న అయన మాదిగలను ఓట్ల సాధనాలుగానే వాడుకోని మోసగించారు అని మండిపడ్డారు బిజేపి, కాంగ్రెస్ రెండు పార్టీలు కూడా అలానే మోసగించాయి అని వచ్చే ఎన్నికల్లో మాదిగలకి పన్నెండు శాతం రిజర్వేషన్‌కు అనుకూలంగా ఏపార్టీ మానిఫేస్టోలో చేర్చితే ఆపార్టీకే తమ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జీ యాసం రమేష్, మండల అద్యక్షుడు తోకల అంజి, ఈరెల్లి ప్రదీప్, చిట్యాల నరేష్, తోకల శివ, నవీన్ తదితరులు పాల్గోన్నారు.




## లక్ష్మీదేవిపేటలో మజీదు పక్కా భవన నిర్మాణం



**వెంకటాపూర్, ఆగస్టు 25, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో మదీన మజీదు పక్కా భవన నిర్మాణం జరుగుతున్నట్లు తెలంగాణ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీసు అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సర్వర్ అహ్మద్ తెలిపారు. ఇటీవల ఒక దాత ఆర్థిక సహకారంతో మదీనా మజీదు నూతన భవన నిర్మాణ పనులు చురుకుగా జరుగుతున్నాయని అన్నారు. గతంలో తాత్కాలికంగా ఓ మజీదు నిర్మించి ప్రార్థనలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ మజీదులో సుమారు 40 మంది ముస్లీం మైనార్టీ సోదరులు నమాజ్ చేసుకోవచ్చని, అలాగే మత గురువు ఉండటానికి ఒక గది ఏర్పాటు, ఒక బాత్రూం, 2 మరుగు దొడ్లు, వజూ ఖానా నిర్మాణ పనులు జరుగుతున్నాయని సర్వర్ అహమ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఖాసీం, మహమ్మద్ సాదిక్, పఠాన్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న క్రీడా దినోత్సవం

**ఛలో మైదాన్ కార్యక్రమం**
**క్రీడల శాఖ అధికారి కె. వెంకయ్య**

**ములుగు, ఆగస్టు 25, ప్రభాతవార్త :**
చైర్మన్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ హైదరాబాద్ వారి ఆదేశానుసారం ఈ నెల 29న జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ములుగు జిల్లా క్రీడల శాఖ అధికారి కె. వెంకయ్య తెలిపారు. క్రీడా దినోత్సవం పురస్కరించుకొని చలో మైదాన్ కార్యక్రమంలో జిల్లాకు చెందిన క్రీడాకారులు ఈ నెల 28 లోపు జాతీయ, అంతర్జాతీయ క్రీడలలో గెలుపొందిన, పాల్గొన్న క్రీడాకారులు తేదీ 28 లోపు సంబంధిత ధ్రువపత్రాలతో సంప్రదించాలని, 29వ చలో మైదాన్ కార్యక్రమంలో భాగంగా వారిని సన్మానిస్తామని పేర్కొన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే 733036241 సెల్ ఫోన్‌లో సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు. ధ్రువపత్రాలను జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి కార్యాలయం రూం నెంబర్ 2 లో సమర్పించాలని ఆయన పేర్కొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా బిక్షపతి



**ములుగు, ఆగస్టు 25, ప్రభాతవార్త :**
బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడిగా ములుగు పట్టణానికి చెందిన చింతనిప్పుల బిక్షపతి నియామకమయ్యారు. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్‌లు శుక్రవారం నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ రాష్ట్ర జానాభాలో ఉన్న 60 శాతం బీసీల సామాజిక అభివృద్ధి కోసం, రాజ్యాధికారం కోసం పనిచేస్తానని పేర్కొన్నారు. నా నియామకానికి తోడ్పడిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్, ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య బచ్చు ఆనందం, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ లకు బిక్షపతి కృతజ్ఞతలు తెలిపారు.

# గోవిందరాజుల స్వామి ఆలయ భూములపై సర్వే

## పాల్గొన్న హైకోర్టు అడ్వకేట్ కమీషనర్, దేవాదాయశాఖ అధికారులు

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
చరిత్రకు నిలయమైన ఒరుగల్లు నగరంలో గోవిందాద్రి కొండపై స్వయంభూవుగా వెలసిన శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీ సమేతుడైన శ్రీగోవిందరాజుల గుట్ట చుట్టు ఉన్న ఆలయ భుములైన 15/1, 15/2 సర్వే నెంబర్లకు సంబంధించిన భూముల సర్వే నిర్వహించుటకు స్వయంగా దేవేదాయ ధర్మాదాయ శాఖ డిసి శ్రీకాంత్‌రావు, ఏసీ రామాల సునీత, ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ వై.రత్నాయక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏడీ దేవరాజ్,. ఆర్డీవో భుజంగరావు, సర్వేయర్, ఎంఆర్వో సందీప్, సర్వేయర్. ఈడీ అనిల్ సర్వేయర్‌లతో కలిసి 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్, చింతాకుల సునీల్‌లతో పాటు పాలకమండలి చైర్మన్ సోమరాజు సత్యనారాయణ సభ్యులు, అడ్వకేట్ చకిలం ఉపేందర్, గోవిందరాజస్వామి ఆలయ వంశపారంపర్య ప్రధాన అర్చకులు శ్రీవరయోగుల శ్రీనివాసస్వామిలతో పాటు స్థానిక వాడపుర ప్రముఖులు శ్రీబాష్పాక సదానందం, ఇప్ప అధినారాయణ, వర్శిశ్రీనివాస్, ఇనుగాల శరత్, పొలిపాక రమేష్, పరిషవంశి, చిమ్మాల సాగర్‌లతో పాటు పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు ఈ సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైకోర్టు అడ్వకేట్ కమీషనర్ రవీందర్‌రెడ్డి ప్రస్తుతం ప్రాథమిక విచారణ జరిపి గోవిందరాజుల గుట్ట చుట్టూ గల భూములలలో 15/1, 15/2 చేపట్టిన సర్వేను అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడం జరిగిందని తదుపరి మరోసారి ఈ సర్వే క్షేత్రస్థాయిలో నిర్వహించి నివేదికను ప్రభుత్వానికి ఇవ్వగలమని దేవాదాయ శాఖ అధిఆకరులు తెలిపారు.





# ఓటరు జాబితాలో పౌరులు తమ పేర్లను నమోదు చేయాలి..

## నేడు,రేపు, సెప్టెంబర్ 3,4తేదీల్లో పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు

## అక్టోబర్ 1, 2023నాటికి 18సంవత్సరాలు నిండిన వారు నమోదు చేసుకోవాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి
జిల్లాలో అక్టోబర్ 1, 2023నాటికి 18సంవత్సరాలు నిండిన పౌరులు తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. రెండవ విడత ఓటర్ల జాబితా సంక్షిపత్త సవరణ కార్యక్రమం చేపట్టుటకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, ఆగస్టు 21న ముసాయిదా ఓటర్ల



జాబితా విడుదల చేశామని, సెప్టెంబర్ 19నాటికి అభ్యంతరాలు, నూతన దరఖాస్తులను స్వీకరిస్తామని, సెప్టెంబర్ 28లోపు పరిష్కరించి తుది ఓటరు జాబితా అక్టోబర్ 4న విడుదల చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఆగష్టు 26, 27, సెప్టెంబర్3,4తేదీల్లో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక క్యాంపు నిర్వహించే సమయంలో సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు జాబితాలో అందుబాటులో ఉంటారని, అక్టోబర్ 1, 2023నాటికి 18సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేయాలని కలెక్టర్ కోరారు. ప్రజలు ప్రత్యేక క్యాంపులను వినియోగిస్తూ తమ పేర్లు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ ప్రకటనలో కోరారు.

# మౌంట్ ఎల్బర్న్ పర్వతాన్ని అధిరోహించిన వివేక్

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందన



ములుగు, ఆగస్టు 25, ప్రభాతవార్త :
ములుగు జిల్లా మంగపేట మండలం వాడాగూడేనికి చెందిన టెక్ మహేంద్ర ఉద్యోగి వాసం వివేక్ కుమార్ యూరప్‌లో అత్యధిక ఎత్తయిన మౌంట్ ఎల్బర్న్ పర్వతాన్ని అధిరోహించారు. రష్యా, జార్జియా సరిహద్దుల్లో ఉండేఈ పర్వతం సముద్ర మట్టానికి సుమారు 5,642 మీటర్లు ఎత్తులో ఉంటుంది. ఇది ప్రపంచంలోని 10వ అత్యంత ప్రముఖ శిఖరంగా పేరుగాంచింది. ఐరోపా, ఆసియా దేశాల్లోనే అత్యధిక ఎత్తులో ఉండే అగ్నిపర్వతం ఈ శిఖరంపై ఉంటుంది. పంద్రాగస్టు రోజున వివేక్ ఈ పర్వతాన్ని అధిరోహించి భారత జాతీయ జెండాను, తెలంగాణ మ్యాప్ ప్రదర్శించిన వాసం వివేక్ కుమార్‌ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ పాలకవర్గ సభ్యులు శ్రీనివాస్ రావు, ప్రసాద్ రావు, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా సభ్యులు కొట్టె రాజిరెడ్డి, బండి ఈశ్వర్, శ్రమశక్తి అవార్డు గ్రహీత కుసుమ శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# కురవి ఆలయంలో ఎస్పి దంపతుల పూజలు

కురవి, ఆగస్టు25, ప్రభాతవార్త
భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారిని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ శ్రావణశుక్రవారం సందర్భంగా సతీసమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎస్పి దంపతులకు ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్పి దంపతులను సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్, పెనుగొండ రమేష్, శ్రీనివాసులు, తాటికోండ పుణ్యమూర్తి, దూసకంటి విజయ్‌కుమార్, సోమయాజుల రవితేజశర్మ, మడికొండ విజయ్, అభిలాష్, శివుడు, ఆలయ సిబ్బంది రవి తదితరులు పాల్గొన్నారు. కాగా శ్రావణశుక్రవారం కావడంతో ఆలయంలో భక్తులు కిటకిటలాడారు. ఆలయానికి మహిళలు పెద్దఎత్తున



చేరుకొని వ్రతాలు నిర్వహించుకొని బందువులకు వాయినాలు ఇచ్చుకున్నారు.

# నాపై చేస్తున్న దుష్ప్రచారాలు నమ్మవద్దు..

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర



స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 25 ప్రభాతవార్త :
నియోజకవర్గంలో కొంతమంది పనిగట్టుకుని తాను స్టేషన్‌ఘన్‌పూర్‌లో పోటీ చేయకుండా వేరే నియోజకవర్గానికి వెళ్లుతున్నానని దుష్ప్రచారం చేస్తున్నారని అది పూర్తిగా అవాస్తవమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర అన్నారు. శుక్రవారం ఇందిర మాట్లాడుతూ కడియం శ్రీహరి లా సొంత నియోజకవర్గం వదిలి పక్క నియోజకవర్గంలో పోటీ చేసే నీచమైన సంస్కృతి తనది కాదన్నారు. తాను ఘన్‌పూర్ నియోజకవర్గంలోనే పోటీ చేస్తానని తెలిపారు. కడియం ఓటమి భయంతోనే కోట్లరూపాయలు ఖర్చుచేసి ర్యాలీ తీశారని ఎద్దేవా చేశారు. ఈ ర్యాలీ నామినేషన్ ప్రక్రియా లేక విజయోత్సవ ర్యాలీకా, నెలకు మొత్తం మీ కుటుంబ సభ్యులు సంపాదించే జీతం 18లక్షలతో ఈ ర్యాలీ తీశారా.. కేసీఆర్ ఇచ్చిన కోట్ల రూపాయలతోనా అని ప్రశ్నించారు. 30ఏళ్ల రాజకీయ అనుభవం అని చెప్పే కడియం మూడు పర్యాయాలు మంత్రిగా పనిచేశారు. తెలంగాణ ఏర్పడ్డాక డిప్యూటీ సీఎంగా పనిచేశారు. కానీ నియోజకవర్గాంలో ఒక ప్రభుత్వ డిగ్రీ కాలేజీకూడా తీసుకరాలేకపోయారని, మూడు సంవత్సరాల కాలంలో ఒకే ఒక్క డీఎస్సీ వేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. నూతనంగా ఏర్పడ్డ మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కాలేజీలను మంజూరు చేయించలేకపోయారని, కనీసం ప్రజా పరిపాలన కోసం ఆఫీసులకోసం నూతన భవనాలు నిర్మించకుండా అద్దెభవనాలలో కొనసాగిస్తూ ఉంటే ఏమీ పట్టనట్లు ఉండి ఎన్నికల సమయంలో అభివృద్ధి చేస్తాననడం హాస్యాస్పదం అన్నారు. కడియం శ్రీహరి ఎన్ని జిమ్మిక్కులు చేసినా నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు.

# అమెరికాలో మంత్రి కేటిఆర్‌కు ఆతిధ్యం ఇచ్చిన నర్సంపేట ఎన్ఆర్ఐ





నర్సంపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త
రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అమెరికా పర్యటనకు వెళ్లగా ఆయనకు నర్సంపేట పట్టణానికి చెందిన ఎన్ఆర్ఐ పిన్నా భాస్కర్ స్వాగతం పలికి సన్మానం చేశారు. మంత్రి కేటీఆర్ అమెరికా వెళ్లినప్పుడు పిన్నా భాస్కర్‌తో పాటు ఆయన స్నేహితులు పలుమార్లు ఆతిధ్యం ఇస్తున్నారు. ఈ సందర్భంగా పిన్నా భాస్కర్ మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి జరుగుతుందని మంత్రికి వివరించినట్లు తెలిపారు. అదేవిధంగా మంత్రి సహకారంతో నర్సంపేట యువతకు స్కిల్‌డెవలప్మెంట్ శిక్షణలు ఇవ్వడం కోసం ప్రణాళిక సిద్దం చేస్తున్నామని భాస్కర్ తెలిపారు, గతంలో మంత్రి హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావులకు కూడా పిన్నా భాస్కర్ ఆతిధ్యం ఇచ్చారు. అమెరికాలో ఉన్న ఎన్ఆర్ఐలు తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న అభివృద్ధి గూర్చి ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎన్ఆర్ఐల సహకారం తెలంగాణ ప్రభుత్వానికి ఉంటుందని భాస్కర్ తెలిపారు.

# ప్లాంటేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## నగర మేయర్ గుండుసుధారాణి మెఫ్మా సివోలతో సమావేశం



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
గ్రేటర్ వరంగల్ మహానగరంలో ప్లాంటేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నగర మేయర్ గుండుసుధారాణి అన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో మెఫ్మా సిబ్బంది, అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని అధిఆకరులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలను నాటే కార్యక్రమాన్ని ఫ్లాగ్ షిప్ కార్యక్రమంగా చేపట్టడం జరిగిందని, సీఎం కేసిఆర్ సూచనల మేరకు బల్దియా పరిధిలో 50వేల మొక్కలను నాటేలా ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని, హన్మకొండ పరిధి, వరంగల్ పరిధిలోని ప్రాంతాల్లో మొక్కలు నాటేలా చర్యలు చేపట్టడం జరిగిందని, క్షేత్రస్థాయిలో సీవోలు, హర్టికల్చర్ శానిటేషన్ విభాగాలు సమన్వయం చేసుకుంటూ మొక్కలు నాటేలా ప్రజలు చైతన్యవంతం చేసి కార్యక్రమ విజయవంతానికి సహకరించాలని స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో ఉత్తమ ర్యాంకు సాధన కోసం మెఫ్మా, ఆశా వర్కర్తులు, శానిటేషన్ సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనిసూర్‌రషీద్, డిప్యూటి కమీషనర్ రవీందర్, సెక్రటరీ విజయలక్ష్మి, టిపిఆర్‌వో రాజేష్‌కుమార్‌గౌడ్, హెచ్‌వో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

## ఈఆర్ఓ,జీడబ్ల్యూఎంసి కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
గ్రేటర్ వరంగల్ మహానగరంలో 1 అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఈఆర్‌వో, జీడబ్ల్యూఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా పేర్కొన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో 106 వరంగల్ తూర్పు నియోజకవర్గం ఏఈఆర్‌వోలతో కలిసి బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల కమీషన్ చేపట్టిందని 1 అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన ముసాయిదా ఓటరు జాబితాను జారి చేయడం జరిగిందని ముసాయిదాను పరిశీలించి అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అర్హులైన వారిని ఓటరుగా నమోదు చేసుకునేలా అవకాశం కల్పించడం జరుగుతుందని జాబితాలో తప్పొప్పుల సవరణ, పేర్లపై ఆక్షేపణలు, అభ్యంతరాలను తెలపడానికి ఆగస్టు 21 నుండి సెప్టెంబర్ 19 వరకు గడువు ఇవ్వడం జరుగుతుందని ఇందులో భాగంగా ఆగస్టు 26, 27 అలాగే సెప్టెంబర్ 2,3వ తేదిల్లో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపేయిన్‌డేలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్పెషల్ క్యాంపెయిన్‌లను నిర్వహించడానికి సంబంధిత బూత్ స్థాయి అధికారులు వారి పోలింగ్ కేంద్రాలలో ఉదయం 10గంటల లోగా హాజరుకావానలి తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తి చేసి లాజికల్ ఎర్రర్స్ లేకుండా చూడాలని పోలింగ్ కేంద్రం పరిధజలో ఉండే ప్రముఖులు, ట్రాన్స్ జెండార్, వికలాంగులను ఓటర్లుగా నమోదయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీలు, జర్నలిస్టులు జ్యూడీషరి, ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్యమైన వ్యక్తుల వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా బీఎల్‌వో సూపర్‌వైర్లు పరిశీలించి ధృవీకరించి ధృశీకరణను సమర్పించాలన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలోని విఐపిల వివరాలు జాబితాఔ నుండి తొలగించకుండా సరిచేసుకోవాలని ఏఈఆర్‌వోలు నిర్ధారించుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు మహమ్మద్ ఇక్బాల్, నాగేశ్వర్‌రావు, బిఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ పశ్చిమలో కాంగ్రెస్‌దే విజయం

## రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీమతి రాహత్ పర్వీన్



వరంగల్ ఆగష్టు 25 ప్రభాతవార్త:
రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే ఖచ్చితమైన విజయం సాధిస్తుందని రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి కంటెస్టేడ్ కార్పొరేటర్ శ్రీమతి రాహత్ పర్వీన్ అన్నారు. గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 11వ డివిజన్లో రాబోయే ఎన్నికల్లో జంగా రాఘవరెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆరెస్ అవినీతి అక్రమాలకు ప్రజలు బలి అవుతున్నారని, కెసిఆర్ కటుంబ పాలనతో విసిగి పోయారాని అన్నారు. కాంగ్రెస్ పాలనలోనే పేద బడుగు బలహిన వర్గాల ప్రజలు సంతోషంగా జీవించారాని ఇప్పుడు కూడా కాంగ్రెస్ హయాంలోనే ప్రశాంతంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిత రెడ్డి, మహాలక్ష్మి, మంజుల, రవళి,అస్మా, తబుస్సు, జహేదా, జన్రముత్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఐ.హెచ్.ఆర్.సి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా గడ్డం సుభద్ర

## హైకోర్టు న్యాయమూర్తి చేతుల మీదుగా గుర్తింపు కార్డు స్వీకరణ

వరంగల్ ఆగష్టు 25 ప్రభాతవార్త:
జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నల్లబెల్లి గ్రామానికి చెందిన గడ్డం సుభద్ర హైదరాబాద్ హైకోర్టు న్యాయమూర్తి తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ జి.చంద్రయ్య చేతుల మీదుగా గుర్తింపు కార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా గడ్డం సుభద్ర మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుండి జీతీయ మానవ హక్కుల ఆర్గనేషన్లో వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా పని చేసానని అన్నారు. జిల్లాల్లో మహిళా సమస్యల గురించి ఉన్న అధికారుల దృష్టికి తీసుకుపోవడం ఎస్సీ, ఎస్టి బిసీ మైనార్టీ పేద ప్రజల కోసం నిరంతరం ప్రజల మధ్యలో ఉండి మహిళా సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నానని తెలిపారు. ఈ ఎన్నిక చేయబడిన జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ కుమ్మ ఐరప్పకు తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ జి చంద్రయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.



# వరంగల్ వార్త

# డబుల్ బెడ్ రూమ్స్ పంచేవరకు వెనక్కి తగ్గం

## దాడులు చేయిస్తే ప్రశ్నించడం ఆపుదామను కోవడం మూర్ఖత్వం

## తూర్పులో అభివృద్ధి ఎక్కడ చేసావో దమ్ముంటే చూపించాలి

## ఏడు శాఖల మంత్రి వచ్చి ఎక్కడ అభివృద్ధికి పునాదులు వేసాడు

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు



వరంగల్ ఆగష్టు 25 ప్రభాతవార్త:
అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్‌రూమ్స్ పంచేవరకు వెనక్కి తగ్గేది లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు కోవ లక్ష్మణ్ పిలుపు మేరకు శుక్రవారం ఎంజీఎం సెంటర్లోని వరంగల్ తహసీల్దార్ కార్యాలయం ముందు తూర్పు బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా ఇన్చార్జి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో ధర్నా కార్యక్రమం నిర్వంచారు. నిరసన ధర్నా అనంతరం తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవినీతి అక్రమాలపై ప్రశ్నిస్తే రౌడిలతో పోలీసులతో దాడులు చేడులు చేయిస్తే ఆగిపోతామని అనుకోవడం బిఆరెస్ నాయకుల మూర్ఖత్వం అని అన్నారు. తూర్పులో అభివృద్ధి ఎక్కడ చేశారో చూపించాలని నగరంలో తొమ్మిది ఇంచుల ప్రతీ రోడ్డు ఎక్కడ వేసినా కేంద్రం నిధులతో వేసిందని అన్నారు. తూర్పు ప్రజలకు పక్క నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్స్ ఇస్థామంటున్న దద్దమ్మ ఎమ్మెల్యే మరెక్కడా ఉండదని హేద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, తూర్పు నాయకులు వన్నాల వెంకటరమణ, గంటా రవికుమార్, అల్లం నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఆధ్యక్షులు కందిమల్ల మహేష్, ఐటీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఆడెపు వెంకటేష్, ఇనుముల అరుణ్ డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి విదేయతకు దక్కిన గౌరవం

## కెసిఆర్ ఆశీర్వాదం తూర్పు ప్రజల ఆశీస్సులు ఉన్నాయి

## బిఆరెస్ నాయకులు వద్దే కోటేశ్వర్ రావు

వరంగల్ ఆగష్టు 25 ప్రభాతవార్త:
వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధికి ఆయన విధేయతకు కెసిఆర్ టికెట్ ఇచ్చి స్వపక్షం ప్రతిపక్షం నోళ్లు మూయించాడని బిఆరెస్ నాయకులు వద్దే కోటేశ్వర్ రావు అన్నారు. ఎమ్మెల్యే నరేందర్‌కు మరో బిఆర్ఎస్ టికెట్ ప్రకటించిన సందర్భంగా స్థానిక ప్రముఖ నాయకులు కలిసి అభినందనలు తెలిపి సత్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎమ్మెల్యేకు మరోమారు అవకాశం కల్పించి కెసిఆర్ ప్రజల ఋణం తీర్చుకునే అవకాశం కల్పించాడని అన్నారు. ఎమ్మెల్యేను గెలిపించి కెసిఆర్‌కు కానుకగా ఇవ్వాల్సిన బాధ్యత జిల్లాలోని మంత్రులు, నియోజకవర్గ నాయకులకు, చైర్మన్లు, మేయర్, ఇతర ప్రజా ప్రతినిధులు, కార్పోరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలకు ఉందని అన్నారు. ఒక సామాన్య కార్యకర్తకు రెండు సార్లు ఆర్బన్ అధ్యక్షుడిగా, మేయర్‌గా, ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అలాంటిది ఒక్క కెసిఆర్‌కే సాధ్యం అన్నారు. కరోనాతో కొంత సమయం పోయినా గొప్ప కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపట్టాడని తూర్పులో గులాబీ ఎగురవేసి అభివృద్ధికి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేకు బలం బలగం కార్యకర్తలు ప్రజలేనని సామాన్య కార్యకర్తగా వచ్చిన ఆయనకే తెలుసని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రాచర్ల కుమారస్వామి, వంగరి రమేష్, మార్త రాజు కృష్ణ, శ్రీను పాల్గొన్నారు.



జనగామ వార్త

# కలెక్టరేట్ ముందు బీజేపీ నాయకుల నిరసన

*జనగామ, ఆగస్టు 25 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందుకు ఇచ్చిన హామీలు విస్మరించినందుకు నిరసనగా జనగామ జిల్లాకేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన వ్యక్తంచేశారు. బీజేపీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా జనగామ జిల్లాకేంద్రంలోని చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం నుంచి ర్యాలీగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కాగా, కలెక్టరేట్ ముందు పోలీసులు వేసిన ఫెన్సింగ్ తొలగించేందుకు బీజేపీ నాయకులు యత్నించగా పోలీసులకు, బీజేపీ నాయకులకు మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. అనంతరం బీజేపీ నాయకులు అక్కడినుంచి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి నివాసం ముట్టడికి ప్రయత్నించగా పోలీసులు



అడ్డుకోగా కొద్దిసేపు ఎమ్మెల్యే నివాసం ముందు బైఠాయించి ధర్నా చేశారు. కాగా, పోలీసులు ముఖ్యనాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి శోభనబోయిన శివరాజ్ యాదవ్, జనగామ నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, బీజెవైఎం జిల్లా అధ్యక్షుడు శానబోయిన మహిపాల్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఉడుగుల రమేష్, జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోచమ్మ దేవాలయానికి గుడివంశీధర్‌రెడ్డి రూ.25వేల విరాళం

*లింగాలఘణపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త :*



లింగాలఘణపురం జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి మండలంలోని నాగారం గ్రామంలో పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి విరాళం అందచేసినట్లు సర్పంచ్ భాస్కర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లోని జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డిని స్థానిక సర్పంచ్ బొట్ల భాస్కర్, గ్రామపెద్దలు మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి విరాళం కోరగా రూ.25వేలు ఆర్థికసాయంగా అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొటికె సోమరాజు, గొల్లపల్లి ఏళ్ల గౌడ్, ఉల్లెంగుల సాయికుమార్, గిరిభాస్కర్, ఉపేందర్, గొల్లపల్లి రమేష్, శివ, పోశాలు, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బీజేపీ గెలుపుకోసం ప్రత్యేక శ్రద్ధ

*పాలకుర్తి, ఆగస్టు 25 ప్రభాతవార్త :*



తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడంకోసం కేంద్ర పార్టీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు కర్ణాటక రాష్ట్ర హుబ్లీ ఎమ్మెల్యే మహేష్ తంగినకై అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో పార్టీ కార్యకర్తల సమావేశానికి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. సిద్ధాంత పరంగా హిందుత్వం దైవత్వం విస్తరించిన పాలకుర్తి సోమేశ్వర స్వామి సన్నిధిలో బీజేపీ విస్తరిస్తుందని చెప్పారు. మంత్రిగా ఉన్న దయాకర్‌రావు పాలనలో అభివృద్ధి శూన్యమని అన్నారు. సుమారు40 గ్రామాలు పర్యటించానని ఎక్కడా అభివృద్ధి చెందిన దాఖలాలు లేవని అన్నారు. అనంతరం బమ్మెర పోతన సంస్మరణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు పెదగాని సోమయ్య, రామ్మోహన్‌రెడ్డి, దొంగరి మహేందర్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీమాన్ కోటేశ్వర్, కుమార్, రవికుమార్, నిరంజన్, సురేష్, గణేష్, సంతోష్, దుంపల సంపత్, సోమేవ్వర్, ఎస్ చారి పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిపై తనిఖీ

*తరిగొప్పుల, ఆగస్టు 25 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని మరియాపురం, అబ్దుల్‌నాగారం గ్రామ పంచాయతీలను జిల్లా అడిషనల్ కలెక్టర్ సుహాసిని శుక్రవారం తనిఖీ నిర్వహించారు. పల్లెప్రగతి పనులైన నర్సరీ, శ్మశానవాటిక, సెగ్రిగేషన్ షెడ్, పల్లెప్రకృతి వనాలను తనిఖీ చేసి గ్రామ ప్రగతిపై సంతృప్తి వ్యక్తంచేశారు. ఈసందర్భంగా మరియాపూర్ గ్రామ సర్పంచ్ బీరెడ్డి జార్జ్‌రెడ్డి సొంత నిధులు, సొంత భూమి వెచ్చించి గ్రామాభివృద్ధికి చేస్తున్న కృషిని జిల్లా అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డీపీవో రంగాచారి, ఫారెస్ట్ అధికారి శోభారాణి, ఇన్‌చార్జి ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంపీవో ఆలం, కార్యదర్శులు పాల్గొన్నారు.



## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో ఘనంగా వరలక్ష్మీవ్రతం

*చిల్పూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త :*



చిల్పూర్‌లోని శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా ఆలయంలో వేదమంత్రోచ్చరణలతో అమ్మవారికి శ్రీవరలక్ష్మీ వ్రతంను అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా వరలక్ష్మీ వ్రతంలో 102 మహిళలు వ్రతాన్ని ఆచరించారు. వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. కాగా, వరంగల్‌కు చెందిన అశోక్‌కుమార్-వనిత, ధర్మసాగర్ వాస్తవ్యులు సరిత-క్రిష్ణ సామాగ్రిని అందచేశారు. ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లిశ్రీధర్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమా చార్యులు, ఆలయ సిబ్బంది రమేష్, రాజశేఖర్, విశాల్ పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వర ఆలయంలో వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

*పాలకుర్తి, ఆగస్టు 25 ప్రభాతవార్త :*



ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ చండికాదేవి అమ్మవారికి పంచామృత అభిషేకములు శ్రీ సూక్త పూజా విధానం విశేష నీరాజనములు మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు కుంకుమార్చన, పుష్పార్చనలు నిర్వహించి ముత్తయిదువులకు వాయినాలు ఇచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## పాలకుర్తి టికెట్ కోసం డాక్టర్ ఎల్.లక్ష్మీనారాయణనాయక్

*పాలకుర్తి, ఆగస్టు 25 ప్రభాతవార్త :*

పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన గాంధీభవన్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి కొరకు శుక్రవారం దేవరుప్పుల మండలం మాధాపురం గ్రామానికిచెందిన టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ ఆయన సతీమణి మాజీ జడ్పీచైర్‌పర్సన్ లకావత్ ధన్వంతితో కలిసి దరఖాస్తు చేసుకున్నారు.



## నేడు ఎస్‌ఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్‌మేళా

*జనగామ టౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త :*

పట్టణంలోని శ్రీరాజరాజేశ్వరి(ఎస్‌ఆర్‌ఆర్) డిగ్రీ కళాశాలలో మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను శనివారం నిర్వహించబడుతుందని, 2017-23మధ్య డిగ్రీ పాసైన వారందరు అర్హులని, జనగామ పరిసర నిరుద్యోగులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కెంగర్లరాజు తెలిపారు. విప్రో, జెన్ ప్యాక్ట్, టెక్‌మహీంద్రా, హెచ్‌ఆర్‌హెచ్ నెక్ట్స్, ఎస్‌బీఐకార్డ్స్, టెలీపర్ఫార్మెన్స్, ముత్తూట్‌ఫైనాన్స్, అపోలో ఫార్మసీ, న్యూజెన్ టెక్, బిగ్‌సి మొబైల్స్, ఇతర కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. కళాశాల డైరెక్టర్లు ఆర్.పరమేశ్వర్, జి.భాస్కర్, ఎం.ఉపేందర్, ఎం.రాజశేఖర్, పి.వినయ్, ఆర్.రాజశేఖర్, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ కోఆర్డినేటర్ లకావత్ సాగర్, ప్రాజెక్టు మేనేజర్ వెంకట్, పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

*దేవరుప్పుల, ఆగస్టు 25 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలో జాతీయ ప్రధాన రహదారిలో రేవంత్‌రెడ్డి మాట్లాడిన ఎస్టీ వర్గీకరణకు నిరసనగా రోడ్డుపై బైఠాయించి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. ఈసందర్భంగా దేవరుప్పుల బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రామ్‌సింగ్ నాయక్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ఎస్టీ వర్గీకరణ చేస్తామన్న మాటలను పూర్తిగా వ్యతిరేకించారని, ఆయనకు చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ గిరిజనులకు పెంచిన పదిశాతం రిజర్వేషన్‌కు సపోర్టు చేయాలన్నారు. ఎస్టీల ఐక్యతను చూసి ఓర్వలేక వర్గీకరణ చేయాలనుకోవడం తప్పని ఇలా మాట్లాడితే రాబోయే రోజుల్లో రేవంత్‌రెడ్డికి ఎస్టీలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు నవీన్‌నాయక్, ఎస్టీసెల్ అధ్యక్షులు గణేష్, ఎస్టీఫోరం అధ్యక్షులు బానోతు రాజన్న, సమన్వయ కమిటీ సభ్యులు రమేష్, సర్పంచ్ కొక్యనాయక్, మండల నాయకులు మంగ్తనాయక్, పవన్, లాలు, దేవా, కిషన్, సంతోష్, రవి, బాలు, అమర్సింగ్, కిషన్‌నాయక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవైష్ణవి దుర్గాదేవి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం పూజలు

*చిల్పూరు, ఆగస్టు 25 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతంను ఆలయ పూజారి బంగిమటం స్వర్తిక్ ఆధ్వర్యంలో అమ్మవారికి అలంకరణ చేసి వ్రతం నిర్వహించారు. ఈసందర్భంగా అధికసంఖ్యలో మహిళలు హాజరయ్యారు. అనంతరం స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పేరుమీద అర్చన, అభిషేకం పూజా కార్యక్రమాలు చేయించారు. ఈ కార్యక్రమంలో కడియం యువసేన మీడియా ఇన్‌చార్జి కొయ్యడ శ్రీధర్‌గౌడ్ మమత దంపతులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఓటరు నమోదు కార్యక్రమంలో ఓటునమోదు చేసుకోవాలి

## -తహసీల్దార్ వెంకటేశ్వర్లు



స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 25 ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్, జనగామ జిల్లా ఎన్నికల అధికారి ఘన్‌పూర్ ఆర్డీవో ఆదేశాల మేరకు గతంలో బీఎల్‌వోలుగా వ్యవహరించిన గ్రామ రెవెన్యూ సహాయకులను ప్రభుత్వం ఇటీవల వేరొక శాఖకు బదిలీ చేయడంతో వారి స్థానంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, కారోబార్‌లు తదితర శాఖల నుంచి కొత్తగా 15మంది బీఎల్‌వోలను నియామకం చేయడం జరిగిందని తహసీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈమేరకు శుక్రవారం బీఎల్ఓలకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శిక్షణ నిపుణుడితో ఎన్నికలకు సంబంధించిన విధులు, నియమ నిబంధనలను గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈనెల 26,27, అలాగే సెప్టెంబరు 2,3తేదీలలో ప్రత్యేక ఓటర్లనమోదు కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతీ గ్రామంలోని ప్రతీ పోలింగ్ కేంద్రంలో సంబంధిత బూత్‌లెవల్ అధికారి ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉండి కొత్త ఓటరు నమోదు, అందులో ఏమైనా తప్పులు ఒప్పులకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తారని తహసీల్దార్ తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో చేయడం జరుగుతుందని ప్రతీ ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియ చేశారు. డిప్యూటీ తహసీల్దార్ విజయకుమార్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ రాజేష్, ఆర్ఐ అర్జున్, రవీందర్, శిక్షణ నిపుణులు రాజేందర్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీటీసీ



దేవరుప్పుల, ఆగస్టు 25 ప్రభాతవార్త : మండలం లోని కామారెడ్డి గూడెం గ్రామానికిచెందిన కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు ఏడుగురు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.లక్షా నూటపదహారు రూపాయల విలువైన చెక్కులను ఎంపీటీసీ జాకీర్ హుస్సేన్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలందరికి సాధికారత కల్పించాలనే ఉద్దేశంతో కళ్యాణలక్ష్మీ పథకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా అన్ని మతాల వారు లబ్ధిపొందుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బిల్లా అంజమ్మ యాదవరెడ్డి, మాజీ సర్పంచ్ మరాఠి కృష్ణ,పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ మండల అధ్యక్షుడు మొలుగూరి రమేష్,మాజీసర్పంచ్ చింత సోమయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లబోయిన గిరి, గ్రామ కార్యదర్శి అంజలి, పరుశరాములు, సత్తయ్య, మహేష్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేటలో ఘనంగా వరలక్ష్మీవ్రతాలు

బచ్చన్నపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త : మండలకేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో శుక్రవారం ఘనంగా మహిళలు వరలక్ష్మీ వ్రతాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా మండలకేంద్రంలోని బచ్చన్నపేట శ్రీ శివభక్త మార్కండేయస్వామి ఆలయంలో పూజారి గణపురం ఆనంద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అమ్మవారికి మహిళలు, పసుపు, కుంకుమ సమర్పించి చల్లంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు.

## పోచంపల్లి ని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

బచ్చన్నపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త : స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కలిశారు. ఈసందర్భంగా జనగామ నుంచి టికెట్ తెచ్చుకుంటే గెలిపించే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనగామ కౌన్సిలర్ మల్లవరం అరవింద్‌రెడ్డి, కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు కొండి వెంకట్‌రెడ్డి, బొమ్మెన అంజనేయులు, ఉపసర్పంచ్ కొండ హరికృష్ణ, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, కక్కెర్ల రాజు, రాములు, రాజు, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలి

పాలకుర్తి, ఆగస్టు 25 ప్రభాతవార్త : మీసేవ నిర్వాహకుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని నిర్వాహకులు కోరారు. రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మీసేవ మండల నిర్వాహకులు మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ రాకేష్‌కు సమస్యలపైన వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత పదిసంవత్సరాల నుంచి మీసేవ నిర్వాహకులకు పెంచని కమీషన్లు, షాపుల కిరాయిలు కరెంటు బిల్లులు ఇంటర్నెట్ బిల్లులు పెరిగినాకూడా మీసేవ కమిషన్లు పెంచకపోవడం స్టేషనరీ ధరలు కూడా విపరీతంగా పెంచారని అన్నారు. అనేక రకాల సర్వీసులు మీసేవ నుంచి తొలగించడం జరిగిందని ఈవిషయాలపైన మీ సేవ నిర్వాహకులకు న్యాయం చేయాలని అన్నారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం కమీషన్లు పెంచి మీసేవ నిర్వాహకులకు కనీస సౌకర్యాలు హెల్త్ ఇన్సూరెన్స్ కరెంటు బిల్లు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. మీసేవా కేంద్రాల నిర్వాహకులు గజ్జిరాజు, పొన్నాల శోభన్‌బాబు, రవీంద్రాచారి, మహేందర్, జీవన్, సందీప్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరికలు



దేవరుప్పుల, ఆగస్టు 25 ప్రభాతవార్త : మండలంలోని బీఆర్ఎస్‌పార్టీ జిల్లా యువజన నాయకులు, ప్రముఖ సామాజికవేత్త బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో ధరావత్ తండా గోప్యనాయక్ తండా గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు 50మంది శుక్రవారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాసంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో కాంగ్రెస్‌పార్టీని వీడి బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా మంత్రి వారికిపార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి దయాకర్‌రావు చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపార. రాబోయే ఎన్నికల్లో మంత్రి దయాకర్‌రావును అధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతీ ఒక్కరికి చేర్చేలా ప్రతీ కార్యకర్త కృషిచేయాలన్నారు. పార్టీలో కొత్త పాత అనే తేడా లేకుండా ప్రతీ ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందన్నారు. పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్న యువనాయకుడు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్‌ను మంత్రి దయాకర్‌రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కాంగ్రెస్‌ను వీడి పార్టీలో చేరిన వారిలో బానోతు జగన్ యూత్ అధ్యక్షుడు, కాంగ్రెస్ గ్రామపార్టీ మాజీ అధ్యక్షుడు ధరా వత్ కీమానాయక్, బి.సురేష్, బి. అశోక్, జి.అశోక్, ఎ.సిద్దు, ఏ.గౌతం, జె.వినోద్, కె.సందీప్, ప్రవీణ్, వెంకన్న తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మండల సమన్వయ కర్త పల్ల సుందర్‌రాంరెడ్డి,సర్పంచ్ బానోతు గేమానాయక్, పార్టీ అధ్యక్షుడు దేవానాయక్, మండల యువజన నాయకులు చంద్రగిరి సంపత్, జోగు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన సీఈవో అనిల్‌కుమార్

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 25 ప్రభాతవార్త :



డివిజన్‌కేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయాన్ని జనగామ సీఈవో కె.అనిల్‌కుమార్ శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. జనగామ జిల్లా నూతన సీఈవోగా బాధ్యతలు చేపట్టి ఘన్‌పూర్ ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా అనిల్‌కుమార్‌ను ఎంపీవో సుధీర్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ రమేష్, జూనియర్ అసిస్టెంట్ సుకన్య, కంప్యూటర్ ఆపరేటర్ రత్నాకర్‌రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉరివేసుకుని యువతి ఆత్మహత్య

బచ్చన్నపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త : ఉరివేసుకుని ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని నారాయణపురంలో గురువారం చోటుచేసుకుంది. బాధిత వ్యక్తి నర్సింహులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. గ్రామానికిచెందిన బిచ్చాల నర్సింహులు కుమార్తె శ్రావణి(21) బీఎస్సీ నర్సింగ్‌పూర్తి చేసింది. ఈమధ్య ఇంటివద్దే ఉంటుందని, గురువారం రాత్రి తన భార్యకు జ్వరం రాగా సరిగా తినడం లేదని మందలిస్తున్న క్రమంలో కుమార్తె శ్రావణి వెంటనే ఇంటిలోనుంచి బయటకు వెళ్లింది. వెంటనే పది నిముషాల్లో బయటకు వెళ్లి చూడగా ఇంటిముందు ఉన్న చింత చెట్టుకు ఉరివేసుకుని కనిపించిందని, వెంటనే స్థానికుల సహాయంతో ఆస్పత్రికి తరలించగా శ్రావణి మృతిచెందినట్లు తెలిపారన్నారు. తన కుమార్తె మృతిపై ఎవరిపై అనుమానాలు లేవని ఆయన ఫిర్యాదులో వెల్లడించారని, కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

## ఉమా మహేశ్వర దేవాలయంలో ఘనంగా వరలక్ష్మీవ్రతపూజ

జనగామ కల్చరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త : జనగామ జిల్లాకేంద్రంలోని స్థానిక గుండ్లగడ్డ ఉమామహేశ్వర దేవాలయంలో వరలక్ష్మీ వ్రత పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన వ్రతానికి మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో ముందుగా పసుపు గణపతిని పూజించిన అనంతరం కలశంలోనికి వరలక్ష్మీదేవిని ఆవాహన చేసి షోడశోపచార పూజ అనంతరం అథాంగపూజ నిర్వహించారు. అనంతరం అష్టోత్తర శతనామ పూజతో నామాలను చదివి దూప దీప నైవేద్యాలను, తాంబూలాలను సమర్పించి కర్పూర నీరాజనం, మంత్రపుష్పం సమర్పించి మంగళహారతి ఇచ్చి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను మహిళలకు అందించారు. ఈసందర్భంగా అమ్మవారి వద్ద ఉంచిన పసుపు, కుంకుమ, గాజులు మహిళ ముత్తైదు మహిళలకు అందచేసినట్లు ఆలయ పూజారి తెలిపారు.



## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# గైర్హాజర్ కార్మికులకు కౌన్సిలింగ్

*కోల్‌బెల్ట్, ఆగస్టు25, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలో గైర్హాజర్ కార్మికులకు శుక్రవారం సింగరేణి యాజమాన్యం కౌన్సిలింగ్ నిర్వహించటం జరిగింది. ఏరియాలోని మ మైన్స్ రెస్క్యూ స్టేషన్ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిలింగ్‌కు 58 మందికి హాజరు కావాలని కోరగా కేవలం 16 మంది మాత్రమే హాజరు కాగా వారి కుటుంబ సభ్యులకు ఎస్ఓటుజిఎం బండి వెంకటయ్య కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది. విధులకు హాజరు కాకపోవటంకు కారణాలను అడిగి తెలుసుకొని, డ్యూటీ చేయకపోవటం వలన జరిగే సమస్యలను వివరించారు. ఉద్యోగం లేకపోవటం వలన ఆర్థికంగా నష్టంతో పాటు పలు సమస్యలు ఎదురవుతాయని, ఆరోగ్య సమస్యలు ఉంటే



వైద్యుల సూచనల అనంతరం విధులకు సక్రమంగా హాజరు కావాలని కోరారు. ఈ కౌన్సిలింగ్‌లో ఏజిఎం జోతి, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం, డివైపీఎం శ్యాంప్రసాద్, సూపరెండెంట్ సంజీవరావు, సీనియర్ అసిస్టెంట్ ప్రతిభ, యూనియన్ నాయకులు బడితెల సమ్మయ్య, మోటపలుకుల రమేష్ పాల్గొన్నారు.

## యాదవుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**-చిట్యాల జడ్పీటీసీ గొర్రె సాగర్**

*చిట్యాల, ఆగష్టు 25, ప్రభాతవార్త*



యాదవులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని జడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. మండలంలోని కైలాపురం గ్రామంలో రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 12యూనిట్ల గొర్రెలను మల్లిఖార్జున యాదవ సంఘానికి పంపిణీ చేశారు. పశు వైద్యురాలు మహతి, సర్పంచ్ చింతల శ్వేత-సుమన్, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మీ వ్రతం పూజలు

*గణపురం, ఆగష్టు 25, ప్రభాతవార్త*



మండలంలో ప్రజలు శ్రావణ మాస ఉత్సవాలలో భాగంగా వరలక్ష్మీ వ్రతం పూజలను భక్తి శ్రద్ధలతో కొలుచుకున్నారు. ఇంటి ఆవరణలో మామిడి తోరణాలతో అలంకరించి నూతన వస్త్రాలను ధరించి ఇంట్లో దేవుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పిండి, తీపి వంటకాలను తయారు చేసి కాలనీలోని మహిళలకు ఒకరికి ఒకరు వాయినం తంబూలాలను ఇచ్చిపుచ్చుకున్నారు. అనంతరం ఇంటికి వచ్చిన మహిళలు ఇంటిలో ఏర్పాటు చేసుకున్న అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. మండలంలోని మహిళలు పెద్ద ఎత్తున పూజలలో పాల్గొనగ పండుగ వాతావరణం ఏర్పడింది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శోభా శంకర్ ఇంటిలో వరలక్ష్మీ వ్రతం పూజలు ఏర్పాటు చేయగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కోటగుళ్లలో ఘనంగా గోమాత పూజలు

*గణపురం, ఆగష్టు 25, ప్రభాతవార్త*

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శ్రావణ మాస ఉత్సవాలలో భాగంగా వరలక్ష్మీ వ్రతం పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గోమాత పూజ ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను అర్చకులు నరేష్ ప్రారంభించారు. అనంతరం నందీశ్వరునికి, గణపేశ్వరునికీ రుద్రాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా గోమాతలకు పండ్లను అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నరేష్ భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## గడప గడపకు ధర్మా సమాజ్ పార్టీ

*మొగుళ్లపల్లి, ఆగష్టు 25, ప్రభాతవార్త*



డాక్టర్ విశారదన్ మహరాజ్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో ధర్మసమాజ్ పార్టీని గడపగడపకు పరిచయం చేయడం జరుగుతుందని ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ సభ్యులు మంద రమేష్ మహరాజ్ అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న పాదయాత్రను శుక్రవారం మండలకేంద్రంలో ప్రారంభించారు. ఈసందర్భంగా మంద రమేష్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో 93శాతం ఉన్నటువంటి బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజల విముక్తి కోసం ధర్మసమాజ్ పార్టీ ఏర్పడడం జరిగిందన్నారు. రానున్న రోజులలో ధర్మసమాజ్ పార్టీని ప్రజలందరూ ఆదరించాలని కోరారు. మండల ప్రచార కమిటీ సభ్యులు జన్నె లక్ష్మణ్, దూడపాక శ్రీకృష్ణ, దూడపాక మనోజ్, శ్రీధర్, శ్యామ్, తరుణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

*మొగుళ్లపల్లి, ఆగష్టు 25, ప్రభాతవార్త*

మండలకేంద్రానికి చెందిన ఫోటోగ్రాఫర్ పెందెం రాజేందర్ కుమారుడు ఇటీవల అనారోగ్యంతో చనిపోగా ఫోటోగ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ కుటుంబ భరోసా కార్యక్రమం ద్వారా 1,55,వేల చెక్‌ను జిల్లా ఫోటోగ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అందించడం జరిగిందని ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గాదే లింగమూర్తి తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎండి రఫీ, మండల అధ్యక్షుడు నాసాని విద్యాసాగర్, కార్యవర్గ సభ్యులు రంగు రవీందర్, మార్కండేయ మహేందర్, మార్త రాజు, సురేష్ పాల్గొన్నారు.

## క్రిమిసంహారక మందు తాగి ఒకరి ఆత్మహత్య

*చిట్యాల, ఆగష్టు 25, ప్రభాతవార్త*

భార్య మందలించిందని మనోవేదనకు గురై మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన కుంచల శంకర్(56) అనే వ్యక్తి క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన శంకర్ శ్రావణ మాసం వేళ బంధువుల అంత్యక్రియలకు హజరై మద్యం సేవించి వచ్చినట్లు తెలిపారు. ఈక్రమంలో భార్య శంకర్‌ను శ్రావణ మాసంలో అంత్యక్రియలకు వెళ్లి మద్యం సేవించావా అని మందలించినట్లు తెలిపారు. దీంతో మానసిక వేదనకు గురై శంకర్ పొలం వద్దకు వెళ్లి క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. చికిత్స నిమిత్తం మండలకేంద్రంలోని సామాజిక ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శంకర్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.

## ప్రకృతిని సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

*మహబూబాబాద్, ఆగస్టు25, ప్రభాతవార్త*

ప్రకృతిని సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జీవితభీమా సంస్థ మహబూబాబాద్ కార్యాలయ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఎల్ఐసి ప్లాంట్ లైఫ్ కార్యక్రమంలో భాగంగా ఈద్గబజార్‌లో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు మనం మొక్కలు నాటడం ద్వారా భావితరాల వారికి స్వచ్ఛమైన గాలిని అందించనవారం అవుతామన్నారు. మొక్కలు నాటగా వాటి నుండి వచ్చే ప్రాణవాయువు అనేక జీవరాసులకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ప్రజలందరు విరివిగా మొక్కలు నాటి అంతరించిపోతున్న జీవవైవిద్యాన్ని రక్షించాలన్నారు. ఉద్యోగులు లాల్ సింగ్, పి.ఆనంద్, ఎ.మల్లేషం, దాసరి రవి, మంజ్యానాయక్, నవీన్, సుజాత, మోహన్‌హరి, సిబ్బంది దస్తగిరి,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్ట్‌లతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరు

**-బిజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద మహేష్**

*గణపురం, ఆగష్టు 25, ప్రభాతవార్త*

అక్రమ అరెస్ట్‌లతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని బిజైవేఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంద మహేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం నిధులు నియమకాలతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించాలనే ఉద్దేశ్యంతోనే తెలంగాణ ఉద్యమంలో ప్రజలు ఉద్యోగులు విద్యార్థులు అనే భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పాల్గొని ప్రాణాలు సైతం అర్పించుకొని మనం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకుంటే తెలంగాణ రాష్ట్రం ఒక కుటుంబం పాలనలోకి వెళ్లడం చాలా బాధకరమైన విషయం అని, దానిలో భాగంగానే కేసిఆర్ నియంత పాలన అంతం చేయాలనే ఉద్దేశ్యంతోనే బిజేపి రాష్ట్ర పిలుపు మేరకు ఏదైతే సిఎం కేసిఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన ఏఒక్క



హామీ నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతూ అనేక రకాల హామీలను అమలు చేయడంలో విఫలమైనందున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిలో భాగంగా బిజేపి కార్యకర్తలను అర్ధరాత్రి ముందస్తుగా అరెస్ట్ పేరుతో అరెస్ట్ చేయడం సిగ్గుమాలిన చర్యగా భావిస్తున్నామని తెలిపారు. పోలీసులతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేసిఆర్ ప్రభుత్వాన్ని కుకిడివేళ్లతో పెకిలించి వేసే విధంగా తెలంగాణ రాష్ట్రం ప్రజానీకం చూస్తున్నారని అన్నారు. అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చకపోతే బిజేపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన డిమాండ్ చేశారు. బిజేపి మండల అధ్యక్షుడు జిట్టబోయిన సాంభయ్య, బిజేపి మండల ప్రధాన కార్యదర్శి మాదాసు మొగిలి, బిజేవైఎం మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, మండల నాయకుడు మోర ప్రేమ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్ శశాంక

<u>*మరిపెడ, ఆగస్టు25, ప్రభాతవార్త*</u>

త్వరలో రాష్ట్రంలో జరుగనున్న స్థానిక ఎన్నికలకు అధికారులు సంసిద్ధంగా ఉండి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలోని సెయింట్ అసిస్టెంట్ పాఠశాలలో ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జిల్లా ఎస్పి



శరత్‌చంద్రపవార్‌తో కలసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అధికారులు ఎన్నికలు ముగిసే వరకు స్థానికంగా ఉండి ఎన్నికల ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. వికలాంగుల కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఓట్లశాతాన్ని పెంచెందుకు అధికారులు చొరవ చూపాలన్నారు. ఈ పరిశీలనలో జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్, అదనపు ఎస్పి చెన్నయ్య, తొర్రూరు ఆర్డివో నర్సింహరావు, తహశీల్దారు సైదులు, ఎంపిడివో దన్‌సింగ్ తదితరులు ఉన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## కురవి ఆలయంలో ఎస్పి దంపతుల పూజలు

<u>*కురవి, ఆగస్టు25, ప్రభాతవార్త*</u>



భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారిని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ శ్రావణశుక్రవారం సందర్భంగా సతీసమేతంగా దర్శించు కున్నారు. ఆలయ అర్చకులు ఎస్పి దంపతులకు ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్పి దంపతులను సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్, పెనుగొండ రమేష్, శ్రీనివాసులు, తాటికోండ పుణ్యమూర్తి, దూసకంటి విజయ్‌కుమార్, సోమయాజుల రవితేజశర్మ, మడికొండ విజయ్, అభిలాష్, శివుడు, ఆలయ సిబ్బంది రవి తదితరులు పాల్గొన్నారు. కాగా శ్రావణశుక్రవారం కావడంతో ఆలయంలో భక్తులు కిటకిటలాడారు. ఆలయానికి మహిళలు పెద్దఎత్తున చేరుకొని వ్రతాలు నిర్వహించుకొని బందువులకు వాయినాలు ఇచ్చుకున్నారు.

## ఘనంగా వరలక్ష్మి పూజలు





<u>*మరిపెడ, ఆగస్టు25, ప్రభాతవార్త*</u>

మున్సిపాలిటి కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలోని మహిళలు శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని మహిళలు అమ్మవారికి పూలు, పండ్లు, గాజులు, నూతన వస్త్రాలు, నైవేద్యం సమర్పించి టెంకాయలు కొట్టి భార్యబర్తలు, పిల్లలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పాడిపంటలతో తులతూగుతూ జీవించాలని అమ్మవారిని వెడుకున్నారు.

## ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

<u>*మరిపెడ, ఆగస్టు25, ప్రభాతవార్త*</u>



18సంవత్సరాలు నిండిన యువతీయువకులు కొత్త ఓటుకోసం ఈ నెల 26,27వ తేదీలలో స్పెషల్ క్యాంపెనింగ్ నిర్వహిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ తహశీల్దారు సైదులు కోరారు. శుక్రవారం మండలకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నేడు, రేపు స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఆయా బూతులోల్లో బిఎల్‌వోలు అందుబాటులో ఉంటారన్నారు. ఎవరికి ఎలాంటి సందేహాలు ఉన్నా ఓటరు నమోదు, తొలగింపులు, సవరణల నిమిత్తం మీ గ్రామాలలోని బూత్‌లెవల్ అధికారులను సంప్రదించాలన్నారు. బిఎల్‌ఓలు ఓటరుజాబితా లోని తప్పు ఒప్పులను సరిచేసుకోవాలన్నారు. ఓటర్ల నుండి ఎలాంటి పిర్యాదులు వచ్చినా బిఎల్‌వోలు పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. ఆయన వెంట డిటి రాజు తదితరులు ఉన్నారు.

## స్పాట్ అడ్మిషన్‌లను సద్వినియోగం చేసుకోవాలి

<u>*మరిపెడ, ఆగస్టు25, ప్రభాతవార్త*</u>

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల నర్సింహులపేట, మరిపెడలోని ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం బైపిసిలోని రెండు ఖాళీలను స్పాట్ అడ్మిషన్ ద్వారా భర్తీ చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సునిత శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. 10వ తరగతి 2022-23సంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు ఈ నెల 28న కళాశాలలో ఉదయం 10గంటలకు స్పాట్ అడ్మిషన్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉత్సాహ వంతులైన విద్యార్థినివిద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## ఎస్సి,ఎస్టి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలి

<u>*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు25, ప్రభాతవార్త*</u>



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఎస్సి, ఎస్టి బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని గిరిజన సామాజిక చైతన్యవేధిక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆయన మాట్లాడుతూ.. గత 15సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు భర్తీచేయకుండా పాలకులు రాజ్యాంగంలో కల్పించిన హక్కులు, రిజర్వేషన్‌లను కాలరాస్తూ ఉద్యోగాలు భర్తీచేయకపోవడం శోచనీయం అన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటైజేషన్ చేస్తూ కాలయాపన చేస్తున్నారన్నారు. ఎస్సి, ఎస్టి నిరుద్యోగులు పిహెచ్‌డి, ఎం.టెక్, ఎం.ఏ, ఎం.ఎస్‌సి, పిజిలు చేసి ఉద్యోగాలు లేక కూలీలుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ దుడ్డెల రాంమూర్తి, పివైఎల్ పైండ్ల యాకయ్య, సిపిఎం కుర్ర మహేష్, సమాజ్‌వాది పార్టీ కొప్పుల రమేష్, ఎల్‌హెచ్‌పిఎస్ అడ్వకేట్ మోహన్‌నాయక్, డిబిఎస్‌ఎఫ్ పొలెపాక వెంకన్న, నాగెల్లి సురేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటా



<u>*మహబూబాబాద్, ఆగస్టు25, ప్రభాతవార్త*</u>

మానుకోట నియోజకవర్గంలోని బిఆర్‌ఎస్ కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటానని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం కేసముద్రం మండలం కాట్రపల్లి, కల్వల గ్రామాల్లోని వివిధ పార్టీలకు చెందిన సుమారు 200మంది దాకా బిఆర్‌ఎస్‌లో చేరగా పార్టీ క్యాంపు కార్యాలయంలో వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. సిఎం కేసీఆర్ అందిస్తున్న సుపరిపాలనతో నియోజకవర్గంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు బిఆర్‌ఎస్‌లో చేరడంతో ఆయా పార్టీలన్ని ఖాళీ అవుతున్నాయని ఎద్దేవా చేశారు. పార్టీ కార్యకర్తలందరికి ఎల్లవేళల అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, భారాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతరించిపోతున్న జీవవైవిధ్యాన్ని రక్షించాలి

### -హరితమిత్ర అవార్డుగ్రహిత దైద వెంకన్న

<u>*మహబూబాబాద్, ఆగస్టు25, ప్రభాతవార్త*</u>

హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి అంతరించిపోతున్న జీవవైవిద్యాన్ని రక్షించాలని హరితమిత్ర అవార్డు గ్రహిత దైద వెంకన్న అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రానికి చెందిన జంగాల వెంకటేష్-కీర్తి దంపతుల కుమార్తె భవ్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా స్థానిక పులిగోపాల్‌నగర్‌లోని పార్కులో మొక్కలు నాటి వాటి సంరక్షణ కోసం ట్రీగార్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రకృతి వైపరిత్యాలు పెరిగిపోతున్నందున ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని తద్వారా భావితరాల వారికి స్వచ్చమైన గాలి అందించవారం అవుతామన్నారు. తెలంగాణలో ఉన్న మూడుకోట్ల మంది ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటినా మూడుకోట్ల మొక్కలు నాటవచ్చన్నారు. నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లపు సుధాకర్, వివి నాగేందర్, శ్రీను, జవార్, విజయరాజ్, రమేష్, యాకయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొమురంభీం విగ్రహాన్ని నెలకొల్పాలి



<u>*మహబూబాబాద్, ఆగస్టు25, ప్రభాతవార్త*</u>

గత ఐదు సంవత్సరాల క్రితం రోడ్డు విస్తరణలో భాగంగా కొమురంభీ విగ్రహాన్ని తొలగించారని తిరిగి యదావిది స్థానంలో విగ్రహాన్ని నెలకొల్పాలని కొమురంభీ విగ్రహకమిటీ నాయకులు చింత రమేష్, గుగులోతు కిషన్‌నాయక్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం వినతిపత్రాన్ని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డికి అందజేశారు. గత ఐదు సంవత్సరాల క్రితం కొమురంభీ విగ్రహాన్ని తొలగించి స్థానిక ఏటిగడ్డతండా నీళ్లట్యాంక్ వద్ద వేశారని ఆనాడు తిరిగి అదేస్థలంలో కొమురంభీ విగ్రహాన్ని నిర్మిస్తామని హామి ఇచ్చి నేటి వరకు కూడా నిర్మించలేదన్నారు. ఆదివాసి పోరాట యెధుడు, నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి జల్‌జంగిల్‌జమీన్ నినాదంతో ఆదివాఇస హక్కుల కోసం పోరాడిన మహనీయుని విగ్రహాన్ని వెంటనే నెలకొల్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కొమురంభీ విగ్రహకమిటీ నాయకులు యాప సీతయ్య, దారం శ్రావణ్‌కుమార్, గుంజె హన్మంతు, రేగ వీరస్వామి, పెనక సుశీల, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికల్లో సత్తాచాటుదాం



<u>*మహబూబాబాద్ ప్రతినిధి, ఆగస్టు25, ప్రభాతవార్త*</u>

త్వరలో జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో సత్తాచాటుదామని గోవా రాష్ట్రానికిచెందిన వాస్కోడిగామా నియోజకవర్గ ఎమ్మెల్యే కృష్ణసాల్కర్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్‌కు వచ్చిన సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వద్దకు తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. అదేవిధంగా మహబూబాబాద్ నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థిని గెలిపించే విధంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టికృషితో పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజనమోర్చ రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్‌నాయక్, యాప సీతయ్య, ఆకుల శ్రీనివాస్, శశివర్ధన్‌రెడ్డి, బోయినపల్లి లక్ష్మణ్‌రావు, మోసంగి మురళి, నవీన్, సిరికొండ సంపత్, పల్లె సందీప్, మండల, గ్రామస్థాయినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ చేవెళ్ళ సభకు తరలిరండి : మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్

నెల్లికుదురు, ఆగష్టు 25, ప్రభాతవార్త



ఈ నెల 26న కాంగ్రేస్ పార్టీ చేపట్టిన ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ చేవెళ్ళ సభకు వేలాధిగా తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని మదనతూర్తి గ్రామంలో ఇటీవల మృతిచెందిన కొప్పు వెంకన్న గృహానికి వెళ్ళి మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించి, ఆర్ధిక సహాయం అందించడంతోపాటు కుటుంబానికి కాంగ్రేస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.... భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రేస్ పార్టీ, నేడు దళిత కుటుంబానికి చెందిన వ్యక్తి మల్లిఖార్జుఖర్గేను కాంగ్రేస్ పార్టీ ఆల్ఇండియా అధ్యక్షునిగా చేయడం దళిత, గిరిజనులకు గర్వకారణం అన్నారు. పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆద్వర్యంలో చేపట్టిన చెవెళ్ళ సభలో మల్లిఖార్జుఖర్గే నేతృత్వంలో దళిత, గిరిజనులు ఊహించని రీతిలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ చేయనున్నానన్నారు. ఎస్సీలకు రూ. వెయ్యి కోట్లతో మాల, మాదిగ కార్పోరేషన్‌లు , ఎస్టీలకు ప్రత్యేక కార్పోరేషన్ల ఏర్పాటు, గిరిజనుల్లో సేవాలాల్, ఆదివాసి, ఇతర (ఎరుకల వంటి)గిరిజనులకు వేర్వేరుగా మూడు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు ప్రతి కార్పోరేషన్‌కు రూ. 5వందల కోట్లతో మూడు కార్పోరేషన్‌లకు రూ. 15వందల కోట్లు, రూ. 4వేలతో పెన్షన్లు, దళిత, గిరిజనుల పిల్లలు ఇతర దేశాలకు ఉన్నత చదువులకు వెళ్ళితే కాంగ్రేస్ ప్రభుత్వం తరుపున ఉచితంగా స్వంత డబ్బులతో విద్యార్ధులు చదువుతున్న కళాశాలకు పీజులు చెల్లింపు, దళిత గిరిజనులకు అంబేడ్కర్ అభయాస్తం, సమ్మక్క, సారలమ్మ ఆదివాసి, తండాలు, గూడెంల అభివృద్ధికి రూ. 25లక్షలతో అభివృద్ధి చేయడం, రూ. 6లక్షలతో కులాలకు అతీతంగా రూ. 6లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు వంటి వంటి అనేక ప్రత్యేక కార్యక్రమాలను ఎస్సీ, ఎస్టీలకోసం కాంగ్రేస్ పార్టీ ప్రణాళిక రూపొందించిందని, దీనిని చెవెళ్ళ సభలో డిక్లరేషన్ చేసె సభకు పూర్తిస్థాయిలో ఎస్సీ, ఎస్టీలు తరలిరావాలని పిలుపునిచ్చారు. రాబోవు ఎన్నికల్లో ప్రజల ఆమోదంతో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఇదే స్థాయిలో సెప్టెంబర్ 17న బిసిలకు బిసి డిక్లరేషన్ సభ ఉంటుందన్నారు. డిసిసి ఉపాధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బైరు అశోక్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ తూళ్ళ ప్రణయ్, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు పూర్ణచందర్, నాయకులు నలమాస బిక్షపతి, పయ్యావుల బిక్షం, గంజి గోవర్ధన్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# డిజిటల్ యుగంలో కూడా గ్రంథాలయాలు అవసరం

## -కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్

ఎడ్యుకేషన్ కేయూ, ఆగష్టు 25 ప్రభాతవార్త :



డిజిటల్ యుగంలో కూడా గ్రంథాలయాలు అవసరం అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. శుక్రవారం విశ్వవిద్యాలయ లైబ్రరీ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ బి. రాధికారాణి అధ్యక్షతన విశ్వవిద్యాలయ లైబ్రరీ సైన్స్ విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. గొప్పగొప్ప నాయకులు తమ విద్యార్థి దశలో సమయాన్నంత గ్రంథాలయాలలో గడిపారన్నారు. మంచి స్నేహితుడు ఎవరు అంటే పుస్తకమే అని అన్నారు. సోషల్ మీడియాలో విహరించడం కంటే గ్రంథాలయాల్లో సమయం గడపాలి అన్నారు. ఎన్ని కొత్తకొత్త సాంకేతిక సాదనలు వచ్చినా లైబ్రరీకి ఒక ప్రత్యామ్నాయాలు కాలేవు అన్నారు. మద్రాస్ లైబ్రరీ అసోసియేషన్ వారు ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డును విభాగాధిపతి డాక్టర్ బి. రాధికారాణికి అందచేయగా వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ ఆమెను అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ కృష్ణమాచారి, డాక్టర్ అంజయ్య, డాక్టర్ పి. జయరాంరెడ్డి, లైబ్రరీ సైన్స్ విభాగ క్లర్క్ వివేక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన తెలంగాణ ఉద్యమనాయకురాలు రహీమున్నిసా

ప్రభాతవార్త- హన్మకొండ:

తెలంగాణ ఉద్యమ నాయకురాలు రహీమున్నిసా బిఆర్ఎస్ పార్టీకి రాజినామా చేసి తన ముఖ్య అనుచరులతో ఈ రోజు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ మిర్జా అజిజుల్లా బేగ్ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తంరావు దళ్వి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టిపిసిసి అద్యక్షులు రేవంత్‌రెడ్డి రహీమున్నిసా తన ముఖ్య అనుచరులకు కాంగ్రెస్ పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ అయూబ్, జిల్లా మైనార్టీ సెల్ వైస్ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్‌బాఖీ, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీం, మైనార్టీ సెల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ అజహార్ తదితరులు పాల్గొన్నారు.

# కేయూ దూరవిద్య డిగ్రీ పరీక్షలలో 44మంది డిబార్

ఎడ్యుకేషన్ కేయూ, ఆగష్టు 25 ప్రభాతవార్త :

కాకతీ య యూనివర్శిటీ పరిధిలో జరుగుతున్న దూరవిద్య డిగ్రీ మూడవ సంవత్సరం వార్షిక పరీక్షలలో శుక్రవారం 44మంది విద్యార్థులను డిబార్ చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి. మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో నిర్మల్ ప్రభుత్వ డిగీ కాలేజీ పరీక్షాకేంద్రం నుంచి 40మంది, నల్గొండ ఎన్‌జీ కాలేజీ పరీక్షా కేంద్రంలో నలుగురు ఉన్నట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ. నరేందర్ తెలిపారు. వీరిపై నిబంధనల ప్రకారం చరనయలు ఉంటాని వారు తెలిపారు.

# బీపీ మండల్ వల్లే బీసీలకు 27శాతం రిజర్వేషన్లు

ఎడ్యుకేషన్ కేయూ, ఆగష్టు 25 ప్రభాతవార్త :



దేశంలో ఓబీసీల రిజర్వేషన్లు బీపీ మండల్ వల్ల సాధ్యమైందని డాక్టర్ సంగాని మల్లేశ్వర్ తెలిపారు. ఇండియాలో బీసీలకు జరుగుతున్న అన్యాయం కేవలం జనగణన చేయకపోవడమే ప్రధాన కారణమని అన్నారు. కేయూ, మహాత్మాపూలే ప్రాంగణంలో బీపీ మండల్ 105వ జయంతి సందర్భంగా బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఓబీసీలు విద్య, ఉద్యోగ రంగాల్లో అనుభవిస్తున్న రిజర్వేషన్లు నాడు బీపీ మండల్ చైర్మన్‌గా ఉన్నప్పటివే, వెనుకబడిన తరగతులకు జరుగుతున్న అన్యాయాన్ని అనేక రకాల అధ్యాయనాల ద్వారా 1980లో 40అంశాలతో కూడిన నివేదికను ఇవ్వడం జరిగిందని, కేంద్రంలో ఉన్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు ఓబీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టంలేక సంవత్సరాల పాటు కాలయాపనతో అమలుకు నోచుకోలేదన్నారు. అనంతరం వచ్చిన వీపీసింగ్ ప్రభుత్వం విద్య, ఉపాధి రంగాల్లో 27శాతం రిజర్వేషన్లు అమలు చేసిందన్నారు. కార్యక్రమంలో పాస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ చందా మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాని శ్రీనివాస్, ఆర్. సత్యనారాయణ, బింగి వెంకట్‌నారాయణ, డాక్టర్ శివనాగయ్య, ఎస్. గోవిందయ్య, ఎం. మోహన్‌రెడ్డి, ప్రకాష్‌చారి, ఆర్. రామమూర్తి, డాక్టర్ వంగాల సుధాకర్, సింగతీ వెంకటేశ్ పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## అదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

### అడిషనల్ కలెక్టర్ డెవిడ్

నర్సింహులపేట, ఆగష్టు 25, ప్రభాతవార్త



ప్రతి గ్రామాలను అదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గం కృషి చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ డెవిడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వస్రాం తండ, జగ్గు తండ, నర్సింగపురం బంజర, పడమటిగూడెం, కొమ్ములవంచ గ్రామపంచాయతీ పరిధిలోని పలు గ్రామాభివృద్ధి పనులను పరిశీలించి సంతృప్తం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి సర్పంచ్‌లు సీతారాం నాయక్, హోలీ నాయక్, వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు మద్ది వినోద్‌కుమార్, సాత్వీక్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి పేదలకు వరం

### ఎంపిపి ఈదురు రాజేశ్వరి



పెద్దవంగర, ఆగష్టు 25, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదలకు వరంలాంటివని ఎంపిపి ఈదురు రాజేశ్వరి అన్నారు. శుక్రవారం మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో మంజూరైన చెక్కులను సర్పంచ్ రావుల శ్రీనివాస్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్యలతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ పాలనలో అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌పార్టీని అగ్రస్థానంలో నిలబెడుతాయని అన్నారు. అదేవిధంగా గ్రామానికి చెందిన పెందోట సోమయ్యకు సిఎం సహాయనిధి నుండి మంజూరైన రూ. 27,500 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లస్కర్, గ్రామపార్టీ అధ్యక్షుడు కొల్లూరి రమేష్, మొగులగాని హరీష్, వల్లపు పరమేష్, ఆవుల సోమన్న, ఆవుల వసంత, కొమురెల్లి, లబ్ధిదారులు మొగులగాని నిర్మల, వల్లపు కవిత, శోభ, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు

ఇనుగుర్తి, ఆగష్టు 25, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఈ నెల 28న ఉదయం 10గంటల నుండి సాయిత్రం 4గంటల వరకు ఇంటర్ స్పాట్ అడ్మిషన్లకు కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ విజయలలిత తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....మొదటి సంవత్సరం సిఈసిలో బిసి..2, ఎచ్ఈసిలో ఎస్సీ 24, బిసి 03, ఒసి 01 సీటు అందుబాటులో ఉన్నాయని ఆసక్తి కలిగిన విద్యార్థులు తమతమ ఒరిజనల్ సర్టిఫికేట్లతో హాజరుకావాలని సూచించారు.

# దాతలను అవమానించడం సరికాదు



గూడూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త

ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధి కొరకు ముందుకొచ్చే తమలాంటి దాతలను అవమాన పరచడం సరైంది కాదని మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన ప్రైవేటు విద్యా సంస్థల అధిపతి కోరె వెంకన్న ఆవేదన వ్యక్తం చేసారు. ఈమేరకు శుక్రవారం ఆ గ్రామ పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యూ ఢిల్లీలో సివిల్ సర్వీసెస్ కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్న తాను పొనుగోడు గ్రామంలో పూర్తిగా వెనకబడి ఉన్న ప్రభుత్వ పాఠశాలను గ్రామస్తుల అంగీకారంతో ఆరేళ్ల క్రితం దత్తత తీసుకోవడం జరిగిందని, పాఠశాల అభ్యవృద్ధికి పలు ప్రణాళికా రచనలు చేసి తన స్వంత డబ్బు వెచ్చిస్తూ క్రమేపి ఒకస్థాయికి తేవడం, ఉన్నత పాఠశాలగా అభివృద్ధి పరచడం జరిగిందని, విద్యార్థుల సంఖ్య 520కి చేరుకుందని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు లేకున్నా ప్రైవేటుగా పది మంది ఉపాధ్యాయులను నియమించి పాఠశాల సక్రమ నిర్వహణకు కృషి చేయడం జరిగిందన్నారు. పాఠశాల అభివృద్ధి కొరకు అని న్న రకాలుగా ఇప్పటి వరకు తాను రూ.1 కోటి పై చిలుకు మొత్తాన్ని వెచ్చించడం జరిగిందని అన్నారు. కాగా పాఠశాలకు సంబంధించి ఇటీవల చోటు చేసుకున్న పరిణామాల క్రమంలో కొంతమంది తనను అవమాన పరచే విధంగా వ్యవహరించారని, పాఠశాల అభివృద్ధి పేరుతో తానేదో చేస్తున్నట్లు తనపై నిందలేసారని, ఇది తనను తీవ్ర మనస్థాపానికి గురిచేసిందన్నారు. గడచిన ఏడేళ్ల కాలంలో పాఠశాల అభివృద్ధికి వెచ్చించిన మొత్తానికి సంబంధించిన లెక్కలను బుక్‌లెట్ రూపంలో విలేకరులకు అందజేసారు. తాను అందించిన సేవలకు, వెచ్చించిన ధనానికి విలువ లేకుండా పోయిందని, అలాంటప్పుడు పాఠశాల గురించి పట్టించుకోవడం ఎందుకని ప్రశ్నించారు. ఒకవేళ ప్రభుత్వమే మళ్లీ తనను కోరితే దత్తత విషయంలో పునరాలోచిస్తానని అన్నారు. పాఠశాల అభివృద్ధి కొరకు తాను తీసుకునే నిర్ణయాలన్నింటికీ కట్టుబడి ఉంటామని మొదట్లో తీర్మానం చేసి ఇచ్చిన గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు దానిని విస్మరించారని, అందుకే ఇప్పుడు ఊడా వారి మాటల మీద తనకు నమ్మకం లేదని వెంకన్న స్పష్టం చేసారు. అభివృద్ధి కొరకు స్వచ్ఛందంగా ముందుకొచ్చే తమ లాంటి వారిని ప్రోత్సహించి వెన్ను తట్టాల్సిందిపోయి లేనిపోని ఆరోపణలతో వెనకకు లాగడం భాధాకరమన్నారు. ఆయన వెంట పలువురు పొనుగోడు, పడమటితండా, రామలుతండా వాసులతో పాటు ఎస్ఎంసి ప్రతినిధులు ఉన్నారు.

# మా తండాకు రోడ్డేస్తలేదు..

**అక్యాతండావాసుల ఆవేదన**

గూడూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త



యేళ్ల తరబడిగా పక్కారోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ తమ తండాకు రోడ్డేస్తలేరని మండలంలోని అప్పరాజుపల్లి శివారు అక్యా తండా వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువు పక్క నుండే తమ తండాకు వెళ్లేందుకు కచ్చా రోడ్డునే ఉపయోగిస్తున్నామని, వర్షాకాలం ఈ రోడ్డు వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని తండా వాసులు తెలిపారు. ప్రజాప్రతినిధులను, అధికారులను ఎప్పుడడిగినా రోడ్డు వేస్తామని చెపుతూ ఎప్పటికప్పుడు దాట వేస్తున్నారని ఆరోపించారు. వర్షాకాలం ఈ కచ్చా రోడ్డుపై పాఠశాలకు వెళ్లే పిల్లలు, పనుల కోసం వెళ్లే వృద్ధులు నడవాలంటే ఇబ్బందులు తప్పడం లేదని, నడవలేక రోడ్డుపై పడిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. తండాకు సరైన మంచినీటి సౌకర్యం కూడా లేదంటూ వాపోయారు. ఈ సందర్భంగా తండాకు చెందిన గోర్ సేన జిల్లా అధ్యక్షుడు బానోతు సురేష్, ఉమ్మడి జిల్లా ఇంచార్జి బోడ హరిలాల్‌లు మాట్లాడుతూ ఇప్పటికైనా అక్యా తండాకు పక్కారోడ్డు నిర్మాణం చేపట్టాలని, శుద్ధి చేసిన మంచినీటి కొరకు ప్లాంటు ఏర్పాటు చేయాలని కోరారు. తమ తండాలో సమస్యలు తీర్చకుంటే ఈ సారి ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే లీడర్లను అడ్డుకుంటామన్నారు. ఇదిలా ఉండగా అక్య తండాకు గ్రామపంచాయతి ప్రత్యేక నిధులు రూ.10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి మంజూరు లభించిందని, వర్క్ అగ్రిమెంట్ కాగానే నిర్మాణ పనులు ప్రారంభిస్తామని సర్పంచ్ విజయశ్రీ తెలిపారు. తండావాసులు సహకరించాలని కోరారు.

# కొత్త ఓటర్ల నమోదుకు సహకరించాలి



గూడూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త

త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో చేపడుతున్న కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమానికి రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని తహసిల్దార్ అశోక్‌కుమార్ కోరారు. స్థానిక తహసిల్ కార్యాలయంలో మండలానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులతో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. మండలంలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలు, అందులో సమస్యాత్మకంగా గుర్తించిన పోలింగ్ కేంద్రాల గురించి వివరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగే విధంగా సహకరించాలన్నారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా కొత్త ఓటర్ల నమోదు, తొలిగింపులు, మార్పులుచేర్పుల వంటి కార్యక్రమాలపై తమతమ గ్రామాల్లో నాయకులు ప్రజలకు అవగాహన కల్పించాలని, ఓటు హక్కు వయసు వచ్చిన ప్రతి పౌరుడు ఓటరుజాబితాలో తమ పేరు నమోదు చేయించుకునేలా చూడాలని కోరారు. ఏ అభ్యంతరాలున్నా ఇప్పుడే చెప్పాలని, ఓటర్ల జాబితా తుది ముద్రణ తర్వాత ఎలాంటి మార్పులకు, అభ్యంతరాలకు అవకాశం ఉండబోదని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంసిపిఐయు నాయకులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామి, శివరాత్రి సంపత్, వేం వెంకటకృష్ణారెడ్డి, బానోతు నర్సింహనాయక్, పానుగంటి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## పండించే పంటల వివరాలను తెలియజేయాలి

కొత్తగూడ ఆగస్టు 25 ప్రభాతవార్త



మండలంలోని రైతులు పండించే పంటల వివరాలను సంబంధిత ఏఈఓ లకు తెలియజేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఛత్రునాయక్ రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని గుంజేడు గ్రామపంచాయితీలో క్షేత్ర సందర్శణ చేసి వివిధ పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు ఇచ్చారు.అదే విధంగా వ్యవసాయ విస్తరణ అధికారులు చేస్తున్న నమోదును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజు, మరియు రైతులు శ్రీరాములు,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో ఆమ్ ఆద్మీ బైక్‌ర్యాలీ

కేసముద్రం, ఆగస్టు 25, ప్రభాతవార్త



ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కేసముద్రంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కోర్‌కమిటీ సభ్యుడు భూక్యా శోభన్‌బాబు మాట్లాడుతూ ఢిల్లీలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరుగుతుందని, యువత రాజకీయాల్లోకి రావాలని పాలకుల కేంద్ర, రాష్ట్ర పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై గళం విప్పాలని అన్నారు.

**నియోజకవర్గ కన్వీనర్‌గా గణేష్‌నాయక్....**

ఆమ్ ఆద్మీ పార్టీ మహబూబాబాద్ నియోజకవర్గ ఇంచార్జి కన్వీనర్‌గా మండలానికి చెందిన గుగులోతు గణేష్‌నాయక్‌ను నియమించినట్లు రాష్ట్ర కోర్‌కమిటి సభ్యుడు శోభన్‌బాబు ప్రకటించారు. కాగా తన నియామకానికి సహకరించిన నాయకులకు గణేష్‌నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సురేష్‌బాబు, శరత్‌నాయక్, నల్లకుంట రాజేంద్రపటేల్, దారావత్ హరీష్, మాలోతు హర్షత్ పాల్గొన్నారు.




## లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో వరలక్ష్మి పూజలు



గూడూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త

పవిత్ర శ్రావణమాసంలో రెండవ శుక్రవారం వరలక్ష్మీ వ్రత వేడుకల నేపథ్యంలో గూడూరులోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. ఆలయ కమిటి ముందుగా ప్రకటించిన మేరకు మహిళా భక్తులు వ్రత సామాగ్రితో ఆలయానికి చేరుకోగా అర్చకులు వేణుగోపాలాచార్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, వ్రతం నిర్వహించారు. ముత్తైదువలుగా ఉన్న మహిళలు ఎంతో భక్తి ప్రపత్తులతో నిర్వహించే శ్రావణమాస వరలక్ష్మి వ్రతాన్ని దేవాలయంలో భగవంతుడి సన్నిధిలో సామూహికంగా నిర్వహించడంతో శుక్రవారం ఆలయంలో సందడి నెలకొంది.

## సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి అందజేత

గూడూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త

గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన ఎల్లెంకి సుశీలకు సిఎంఆర్ఎఫ్ నుండి మంజూరైన ఎల్ఓసిని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అందజేసినట్లు బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బోడ ఎల్లయ్య తెలిపారు. అనారోగ్యంతో భాధపడుతూ ఇటీవల వైద్యం చేయించుకున్న సుశీలకు ఎమ్మెల్యే సహకారంతో సిఎం సహాయ నిధి నుండి రూ.లక్ష మంజూరైందని, దానికి సంబంధించిన ఎల్ఓసిని శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తనకు అందజేయగా దానిని లబ్దిదారులకి చేరవేసినట్లు ఎల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## వరద ముంపు భాధితులకు ఎటిఎ సాయం

గూడూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త

గత నెలలో కురిసిన భారీ వర్షాలకు వరద ముంపుకు గురై సర్వం కోల్పోయిన గోవిందరావుపేట మండలం మొట్లగూడెం శివారు ప్రాజెక్టునగర్ భాధిత కుటుంబాలకు ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఎటిఎ) మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిత్యావసరాలు అందజేసారు. ఈమేరకు శుక్రవారం ఆ గ్రామానికి తరలివెళ్లిన ఎటిఎ ప్రతినిధులు అక్కడ వరదముంపు భాధిత కుటుంబాలను కలిసి పరామర్శించారు. వారికి రూ.30వేల విలువ గల నిత్యావసరాలను ఆ గ్రామ సర్పంచ్ సమ్మయ్య సమక్షంలో అందజేసారు. ఈ సందర్భంగా ఎటిఎ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సువర్ణపాక పాపారావు మాట్లాడుతూ వరద ప్రభావం వల్ల అనేక ఆదివాసీ గ్రామాలలోని ఆదివాసీ కుటుంబాలు నిరాశ్రయులయ్యారని, తక్షణమే ప్రభుత్వం వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పెనక ప్రభాకర్, పెనక వెంకటేశ్వర్లు, గద్దం లక్ష్మీనారాయణ, కొట్టె వీరస్వామి, మూతి భద్రి, రేగ పాపారావు, రేగ రమేష్, ముయ్యబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేటలో వ్యవసాయ యంత్రీకరణ పరికరాల పండుగ





(మొదటి పేజీ తరువాయి..)

అనంతరం నిర్వహించిన సభలో ఎంపి కవిత మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని పథకాలను స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తీసుకురావడం నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. కేసిఆర్ దత్త పుత్రుడు అయిన పెద్ది సుదర్శన్‌రెడ్డికి గొప్ప పనులు చేయడం ఆయనకే సాధ్యమన్నారు. మంత్రుల నియోజకవర్గాల్లో రాని పథకాలు నర్సంపేటకు వస్తున్నాయని జిల్లాలోనే అత్యధికంగా పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించిన ఘనత పెద్దికి దక్కుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజలకు,రైతులకు పక్షంగా సహాయం చేయాలనే సంకల్పంతో పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరాట పడటం ఎంతో ఆదర్శనీయమని రాభోయే ఎన్నికల్లో ప్రజలు మరొకసారి ఆయనను ఆశీర్వదించాలన్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసు నాడు వ్యవసాయ బావుల వద్ద పనులు చేసుకుంటూ అవకాశం వస్తే వ్యవసాయ రంగంలో మార్పులు తీసుకురావాలనే నాటి కళ ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీర్వాదం వల్ల నేడు నెరవేరిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. అమెరికా పర్యటనలో వ్యవసాయ పద్ధతులను చూసి ఇక్కడ కూడా అమలు చేయాలనే లక్ష్యంతో వ్యవసాయ యాంత్రీకరణ పథకంతో రైతులకు యంత్రాలు ఇప్పించాలనే తపనతో ముఖ్యమంత్రి కేసిఆర్‌ను అడుగగా ఈ పథకాన్ని మంజూరి చేశాడన్నారు. నియోజకవర్గానికి చెందిన 51వేల మంది రైతులకు 75 కోట్ల విలువ చేసే యంత్రాలను పలు కంపెనీల నుంచి 161 రకాల యంత్రాలను తెప్పించామన్నారు. ఇందులో రైతులకు 50 శాతం సబ్సిడీతో యంత్రాలను పంపిణి చేస్తామన్నారు. ఆసక్తి కలిగిన రైతులు ఆయా గ్రామాల ఏఈవోల వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు. నర్సంపేటలో ప్రతిపక్ష పార్టీల పాత్ర కూడా తానే పోషిస్తున్నానని ఇక్కడ ఉన్న ప్రతిపక్ష పార్టీల నాయకులు ఏనాడు రైతులను పట్టించుకోలేదన్నారు. మార్చిలో కురిసిన అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోగా నష్టపరిహారం ఇప్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసిఆర్‌ను దుగ్గొండి మండలానికి తీసుకొచ్చానని సీఎం కేసిఆర్ 101 డిగ్రీల జ్వరంతో బాదపడుతున్నప్పటికి రైతుల ఆవేదనను చెప్పగా వెంటనే వచ్చాడన్నారు. 8 రకాల పంటలను పరిశీలించిన అనంతరం అదే సమయంలో పీవీసీ పైపుకు పడిన రంధ్రాలను గమనించి వెంటనే నష్టపరిహారం ఎకరాకు పదివేలు ప్రకటించాలన్నారు. వరంగల్ జిల్లాకు 60 కోట్ల రూపాయల నష్టపరిహారం మంజూరి కాగా నర్సంపేటకు 42 కోట్లు మంజూరి అయ్యాయన్నారు. త్వరలోనే రైతులకు పంట నష్టపరిహారం చెక్కులను స్వయంగా అందిస్తానని మరోసారి ప్రజల ఆశీర్వాదిస్తే అన్ని రంగాల్లో నర్సంపేటను అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జాయింట్ కలెక్టర్ శ్రీవాత్సవ, జడ్పివైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, వ్యవసాయ శాఖ జేడి ఉషాదయాల్, నర్సంపేట ఏడీ శ్రీనివాసరావు, డివిజన్‌లోని ఎంపిపిలు, జడ్పిటిసిలు, పిఎసిఎస్ చైర్మన్లు, రైతు సమన్వయ సమితి కన్వీనర్లు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# జిల్లా ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



**నర్సంపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శుక్రవారం పట్టణంలోని పాఖాల రోడ్డులో నిర్మిస్తున్న జిల్లా ఆసుపత్రి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సంపేటకు వైద్య కళాశాల మంజూరి అయినందున ఆసుపత్రి పనులు వేగవంతం చేయాలని నిర్మాణాల్లో నాణ్యతను పాటించాలన్నారు. ఆమెతో పాటు ఆసుపత్రి సూపరిండెంట్ గోపాల్, డిప్యూటి డీఎఅండ్‌హెచ్‌వో ప్రకాష్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ద్వారకపేట రోడ్డులో రూపాయలు ఐదు కోట్లతో నిర్మించిన పాఖాల ఆడిటోరియం పనులను సైతం కలెక్టర్ పరిశీలించారు.

# పారదర్శకంగా గృహలక్ష్మీ లబ్దిదారుల ఎంపిక

**అర్హులైన ప్రతి నిరుపేదలకు పథకం వర్తింపు**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**



**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

జిల్లాలోని గృహలక్ష్మీ లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని,అర్హులైన ప్రతి నిరుపేదలకు ఈపథకం వర్తింపజేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. రేగొండ తహశీల్దార్ కార్యాలయం, గణపురం తాసీల్దార్ కార్యాలయంలో సంబంధిత తాసీల్దార్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండలాల వారీగా మొత్తం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి గ్రౌండ్ లెవెల్‌లో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ చేయాలని ఇందుకు అనుగుణంగా సంబంధిత అధికారులు నిజమైన నిరుపేద లబ్దిదారులను ఎంపిక చేసి గృహలక్ష్మీ పథకం వర్తింపజేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆర్జీలు పెట్టుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఈపథకంలో ఒంటరి మహిళలు ఇంటి స్థలం ఉండి ఇల్లులేని నిరుపేదలను గుర్తించాలని గ్రామాల వారీగా వచ్చిన ఆర్జీలను ఫీల్డ్‌లెవల్‌లో విచారణ చేసి పకడ్బందీగా లబ్దిదారుల ఎంపిక జరిగేలా చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రేగొండ మండలంలో 5,732దఖాకస్తులు రాగా గణపురం మండలంలో 3,480దరఖాస్తులు వచ్చాయని సంబంధిత తాసీల్దార్‌లు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆర్‌డిఓ రమాదేవి, డిఆర్‌డిఓ పురుషోత్తం, రేగొండ, గణపురం తాసీల్దార్‌లు సత్యనారాయణ స్వామి, సతీష్ కుమార్, ఎంపిడిఓ సురేందర్, అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో మళ్లీ భూకంపం...

**- 5సెకండ్ల పాటు కంపించిన భూమి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 25 :**

మణుగూరు మండలంలో శుక్రవారం భూమి మళ్లీ కంపించింది. మణుగూరు మండల, పట్టణ ప్రజలు భూ కంపానికి భయంతో వణికిపోయారు. తెల్లవారుజామున సుమారు 4గంటల 23నిమిషాల ప్రాంతంలో ఒక్కసారిగా భూమి కంపించింది. భూకంప తీవ్రత రిక్టరు స్కేలుపై 3.6గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. భూఅంతర్భాగంలో 30కిలోమీటర్ల లోపల కదలికలు సంభవించినట్లు పేర్కొంది. భూమి కంపించడంతో ఇండ్లలోని వస్తువులు ఒక్కసారిగా వాటంతటవే కిందపడ్డాయని దీంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటికి పరుగులు తీసినట్లు తెలిపారు. ఈ నెల 19న సాయంత్రం 4:35 గంటలకు మణుగూరు మండలంలో భూమి కంపించింది. కానీ అధికారికంగా మాత్రం ప్రభుత్వ యంత్రాగం నిర్ధారించలేదు. ఇప్పటికే రెండుసార్లు భూమికంపించడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

# ఈఆర్‌ఓ కార్యాలయ ఏర్పాటుకు అధికారులే అడ్డు

(మొదటి పేజీ తరువాయి..)

ఉండే విధంగా చేస్తున్నారని పలువురు చర్చించుకోవడం కొసమెరుపు. వివరాల్లోకి వెళితే..జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం సబ్ డివిజన్ పరిధిలో ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో కాటారం సబ్ డివిజన్ పరిధిల ఈఆర్‌ఓ కార్యాలయం మంజూరై ఏండ్లు గడుస్తున్నా సొంత శాఖకు చెందిన కొంతమంది తమ సౌకర్యం కోసం మోకాలడ్డుపడుతున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. కాటారం, మహాముత్తారం, మల్హర్‌రావు, మహదేవపూర్, పలిమెల మండలాలను కలుపుకొని కాటారం సబ్ డివిజన్ పేరునా నూతన ఈఆర్‌ఓ కార్యాలయం ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం గత కొన్నేండ్ల కిందట మంజూరు చేసింది. ఈవిషయంలో కొంతమంది అధికారులు జీర్ణించుకోలేక, ఈప్రాంతంలో వారు ఉద్యోగాలు చేయలేక పట్టణాలకు పరిమితమై వారి సౌకర్యం కోసం ప్రజల సమస్యలతో చెలగాటం ఆడుతున్నారు. మరోవైపున కొంతమంది యూనియన్ నాయకులు కాటారం సబ్ డివిజన్‌లో ఈఆర్‌ఓ కార్యాలయం ఏర్పాటు వద్దని అడ్డుతగులుతూ తమ కింకర్తవ్యాన్ని ప్రదర్శిస్తూ ఉన్నతాధికారులు ఈవిషయం పట్ల దృష్టి సారించలేని విధంగా వారి వ్యవహారి శైలీ ఉంటుందని పలువురు తెలుపకనే తెలుపుతున్నారు. కొన్ని కార్యాలయాల్లో అవసరానికి మించి సిబ్బంది ఉన్నా కూడా సిబ్బంది కొరత ఉందని అబూత కల్పన సృష్టిస్తూ కొత్త ఈఆర్‌ఓ కార్యాలయం ఏర్పాటైతే ఈప్రాంతంలో ఉద్యోగం చేయడానికి సుముఖత చూపడం లేదనే వాదన నెలకొంది. పలిమెల మండలం, కాళేశ్వరంతో పాటు మారుమూల అటవీ గ్రామాల ప్రజలకు విద్యుత్ సమస్యలు ఎదురైతే జిల్లా కేంద్రంలోని ఈఆర్‌ఓ కార్యాలయానికి రావాలంటే దాదాపుగా 100మైళ్లు దాటి రావాల్సి పరిస్థితి నూతన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నెలకొంది. అటవీ గ్రామాల్లో అమాయకపు పేదలకు విద్యుత్ సమస్యలు అనేకం ఏర్పడినా కానీ సమస్యల పరిష్కారం విషయంలో ఎవరికి చెప్పుకోవాలో పాలుపోక గమ్మున ఉంటున్నారు. ఇంతా జరుగుతున్నా కానీ సదరు విద్యుత్ ఉన్నత స్థాయి అధికారులు మాత్రం తమకేంటిలే అన్నట్లు వ్యవహరించడం గమనార్హం. విద్యుత్ వినియోగదారుల సమస్యల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన ఈఆర్‌ఓ కార్యాలయాన్ని అడ్డుకుంటున్న సదరు అధికారులను గుర్తించి జిల్లా కలెక్టర్ శాఖపరమైన చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ సార్ జోక్యం చేసుకొని కాటారం సబ్ డివిజన్‌కు నూతనంగా మంజూరైన ఈఆర్‌ఓ కార్యాలయం ప్రారంభ ఏర్పాటుపై చర్యలు చేపడితే కానీ సమస్య పరిష్కారం అయ్యేటట్లుగా లేదని కాటారం సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు కోరుతున్నారు.

# దోడ్ల మాల్యాల వరద బాధిత కుటుంబాలకు గృహ లక్ష్మి పథకం అమలు చేయాలి

**ఏటూరునాగారంరూరల్, ప్రభాతవార్త:**

దోడ్ల మాల్యాల వరద ముప్పునకు గురైన 200 కుటుంబాలకు గృహలక్ష్మి పథకం మంజూరీ ఇవ్వాలని జడ్పీ చైర్మర్సన్ బడే నాగజ్యోతిని కలిసి వినతి పత్రం అందించిగా అధికారులతో మాట్లాడీ సమస్యను పరిష్కరించడానికి కృషిచేస్తా అని, జడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి వారికి హామి ఇవ్వడం జరిగింది. అనంతరం వారు ములుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం రావడంతో శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దోడ్ల మల్యాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

